



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 215 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 11ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 214 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 11 Friday 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## దేశానికే రోల్ మోడల్‌గా మంగళగిరి

# 100 పడకల ఆసుపత్రి

- ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న మంత్రి లోకేశ్
- 1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం
- మంగళగిరి ప్రజల దశాబ్దాల కల ఆసుపత్రి నిర్మాణం



పెన్ పవర్ డెస్క్:మంగళగిరి ప్రజల 30 ఏళ్ల కల వంద పడకల ఆసుపత్రి నిర్మాణం. తనను 91వేల భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపడంతో మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కలను నెరవేర్చేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సిద్ధమయ్యారు. అత్యాధునిక వసతులతో దేశానికే రోల్ మోడల్‌గా ఆసుపత్రి నిలిచేలా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి ఈ నెల 13వ తేదీన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు.

**దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం**

ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా, దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని మంత్రి నారా లోకేశ్ ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. భవన నమూనాలు, ఆసుపత్రిలో అత్యాధునిక సదుపాయాల కల్పన విషయంలో పలుమార్లు అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రశాంత

వివరాలు 2లో..

## పోలీసులపై జగన్ మరోసారి

# సంచలన వ్యాఖ్యలు..!

- పోలీసులను ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందన్న జగన్
- ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఈరోజు వైసీపీ నేతలతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు



పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత ఇటీవల పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వచ్చేసారి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసుల బట్టలూడదీస్తామని అన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ పోలీసులపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులను కూటమి ప్రభుత్వం వాచ్‌మెన్ల కంటే ఘోరంగా వాడుకుంటోందని ఆరోపించారు. ఇవాళ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జగన్ వైసీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు.

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు



వివరాలు 2లో..

- తోపుదుర్తిపై కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఫిర్యాదు
- రామగిరి పీఎస్ లో తోపుదుర్తిపై కేసు నమోదు
- తోపుదుర్తి రెచ్చగొట్టడంతోనే వైసీపీ కార్యకర్తలు హెలీప్యాడ్ వద్దకు వెళ్లారన్న పోలీసులు



## పరారీలో కాకాణి గోవర్ధన్ రెడ్డి...

# లుకౌట్ నోటీసు జారీ

- క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, రవాణా కేసు
- మూడుసార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరుకాని కాకాణి
- దేశం విడిచి వెళ్లకుండా లుకౌట్ నోటీసులు జారీ చేసిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:క్వార్ట్జ్ అక్రమ మైనింగ్, అక్రమ రవాణా, భారీ ఎత్తున పేలుడు పదార్థాల వినియోగం వ్యవహారంలో మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ పై కేసు నమోదయింది. రూ. 250 కోట్లకు పైగా విలువ చేసే క్వార్ట్జ్, పల్సపర్ ను

వివరాలు 2లో..

## జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ

# కూడా లేకుండా జగన్ మాట్లాడారు



- పోలీసుల బట్టలు ఊడదీస్తానని జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి
- పోలీసు వ్యవస్థలో 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని వ్యాఖ్య
- జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్


వివరాలు 2లో..

## ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి



- మద్యం అమ్మకాలపై 13 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామన్న కొల్లు రవీంద్ర
- వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని మండిపాటు
- తాను కూడా 44 రోజుల పాటు జైల్లో ఉన్నానని వ్యాఖ్య

వివరాలు 2లో..




## వైయస్ జగన్‌కి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- బాధ్యతలను విస్మరించి మాజీ సీఎం పర్యటనపై తప్పుడు ప్రచారం
- చట్టాలను ఉల్లంఘించే పోలీసులు మూల్యం చెల్లించుకుంటారు
- మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఆగ్రహం
- తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు

పెన్ పవర్ డెస్క్: దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుల్లో ఒకరైన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు పోలీస్ భద్రత కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే కొరుముట్ల శ్రీనివాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తరువాత నుంచి జెడ్‌ప్లస్ కేటగిరి ఉన్న వైయస్ జగన్ భద్రత పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆయన ఎక్కడ పర్యటించినా వేల సంఖ్యలో అభిమానులు వస్తుంటారని, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కనీస పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేయలేదని ధ్వజమెత్తారు.

## వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు..

# ఐటీడీపీ కార్యకర్తపై టీడీపీ వేటు



పెన్ పవర్ డెస్క్:మహిళల గౌరవానికి భంగం కలిగించేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదని తెలుగుదేశం పార్టీ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పార్టీ కార్యకర్తపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైఎస్ భారతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది.

మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పింది. అంతేకాదు, చేబ్రోలు కిరణ్ పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని పార్టీ నేతలను అధిష్ఠానం ఆదేశించింది. ఈ ఆదేశాల మేరకు పార్టీ నేతలు ఫిర్యాదు చేయగా.. చేబ్రోలు కిరణ్ పై గుంటూరు పోలీసులు కేసు నమోదు చేశారు.

## మాజీ మంత్రి కారుమూరి

# నాగేశ్వరరావుపై కేసు నమోదు

- కూటమి నేతలను నరుకుతామంటూ కారుమూరి తీవ్ర వ్యాఖ్యలు
- నగరపాలెం పీఎస్ లో ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు
- విచారణకు రావాలని నోటీసులు ఇస్తామన్న పోలీసులు



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావు పై పోలీసు కేసు నమోదయింది. ఇటీవల ఏలూరులో నిర్వహించిన

వివరాలు 2లో..



- పోసానిపై సూళ్లూరుపేట పోలీసుల కేసు
- పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దన్న హైకోర్టు
- విచారణ అధికారిపై హైకోర్టు సీరియస్

# పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట

పెన్ పవర్ డెస్క్:సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. పోసానిపై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో హైకోర్టులో పోసాని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు పోసానిపై తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది.

కేసులో అదనంగా 111 సెక్షన్ తో పాటు మహిళను అసభ్యంగా చిత్రీకరించారంటూ సెక్షన్లు నమోదు చేయడంపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారంటూ విచారణ అధికారి మురళీకృష్ణపై సీరియస్ అయింది. ఈ సెక్షన్లు ఎలా వర్తిస్తాయని ప్రశ్నించింది. మురళీకృష్ణకు ఫామ్ 1 నోటీసు జారీ చేసింది. రిప్లై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.

## ఎడిటర్ వ్యూ

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోం. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోం. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోం. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోం. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించిం. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుం. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉం. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోం. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కృస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి– హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హెూం శాఖను ఆదేశించిం. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుం. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైం. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోం. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించిం. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోం. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించిం. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుం. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హెూం శాఖ ఆదేశాలు జారీ చేసిం. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోం.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చిం. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉం. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం.కీలక రైల్వే ప్రాజెక్టుకు ఆమోదం ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిం. రూ.1,332 కోట్లతో తిరుపతి%-%పాకాల%-%కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పిం. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్గా మారిపోయిం. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బంకరంగా మారిం. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు–రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి%-%పాకాల%-%కాట్పాడి రైల్వే లైన్ను డబుల్ ట్రాక్గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేనెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డ్లంగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాకి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుం. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# దేశానికే రోల్ మోడల్గా మంగళగిరి 100 పడకల ఆసుపత్రి

- మొదటి పేజీ తరువాయి

వాతావరణంలో పనిచేసేలా చూడాలన్నారు. ఏడాదిలోగా ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిచేయాలని గడువు విధించారు.

**1,15,000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి భవన నిర్మాణం**

చినకాకాని వద్ద 100 పడకల ఆసుపత్రికి కేటాయించిన 7.35 ఎకరాల్లో 1,15,000 చదరపు అడుగుల్లో అత్యంత విశాలంగా ఆసుపత్రి భవనాన్ని నిర్మించనున్నారు. 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధికి రూ.52.20 కోట్లు వెచ్చించనున్నారు. ప్రస్తుతం జీ ప్లస్ వన్ విధానంలో ఆసుపత్రిని నిర్మిస్తుండగా భవిష్యత్తులో విస్తరించుకునే అవకాశం ఉంది. ఆసుపత్రిలో మెడికల్, సర్జికల్, ఆర్థో, గైనిక్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్ విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 3 ఆపరేషన్ థియేటర్లు, డయాలసిస్ సెంటర్, మంత్రి నారా లోకేష్ గారి సూచనల మేరకు తలసేమియా వార్డు, డీ అడిక్షన్ ఓపీ సెంటర్ను అందుబాటులోకి తీసుకురానున్నారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్**

యువగళం పాదయాత్రలో భాగంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతేడాది అక్టోబర్ 23వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాన్ని కేబినెట్ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి నారా లోకేష్ ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించడంతో మంగళగిరి ప్రజల చిరకాల వాంఛ నెరవేరనుంది. తనకు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్తో అంతగా కొట్లాడి మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొస్తానని ఎన్నికల సమయంలో నారా లోకేశ్ పేర్కొన్నారు. అన్నట్లుగా రాష్ట్రంలోనే మూడో భారీ మెజార్టీ సాధించడంతో మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు.

**మంగళగిరి ప్రజల దశాబ్దాల కల**

1986లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ మంగళగిరిలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించారు. కాలక్రమేణా ఆసుపత్రి నిరాదరణకు గురికావడంతో కేవలం ఓపీ సేవలకు మాత్రమే పరిమితమైంది. అనేక సంవత్సరాలుగా మంగళగిరి ఆసుపత్రిని వంద పడకల స్థాయికి పెంచాలంటూ ప్రజలు ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి డిమాండ్ చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని ఎంతోమంది పాలకులకు వినతి పత్రాలు సమర్పించారు. అయినా ఫలితం లేదు. మంత్రి నారా లోకేశ్ రాకతో ఆసుపత్రి కల సాకారం కానుంది. మంగళగిరిలో ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి భవనం శిథిలం కావడం, ఇతర ఇబ్బందుల నేపథ్యంలో ప్రభుత్వ వైద్యశాలను చినకాకానికి మార్చి వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలాన్ని కేటాయించడం జరిగింది.

**అభివృద్ధి, సంక్షేమానికి చిరునామాగా మంగళగిరి**

దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెం.1గా తీర్చిదిద్దేందుకు మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు మొదటి విడతలో మూడువేల మందికి శాశ్వత ఇంటి పట్టాలు అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో రూ.వెయ్యి కోట్ల ఆస్తిపై శాశ్వత హక్కు కల్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందించేందుకు త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. వీటితో పాటు చెరువులు, పార్కులు అభివృద్ధి చేయనున్నారు. కళ్యాణ మండపాలు, కమ్యూనిటీ భవనాలు నిర్మించనున్నారు. ఎన్నికలకు ముందే మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 26 అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నారా లోకేశ్ ప్రజల మనస్సు గెలుచుకున్నారు.

# పరారీలో కాకాణి గోవర్ధన్ రెడ్డి... లుకౌట్ నోటీసు జారీ

- మొదటి పేజీ తరువాయి

విదేశాలకు ఎగుమతి చేశారనే విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ పోలీసులు మూడుసార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఆయన హాజరుకాలేదు. కాకాణి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఆయన క్వాష్ పిటిషన్ ను రెండు వారాలకు వాయిదా వేసింది. ఆయన ఎక్కడున్నారో ఆచూకీ తెలియడం లేదు. కాకాణితో పాటు మరో నలుగురు నిందితులు పరారీలోనే ఉన్నారు. వీరి కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలో ముమ్మరంగా గాలిస్తున్నారు. ఈ క్రమంలో కాకాణి దేశం విడిచి వెళ్లకుండా పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. అన్ని ఎయిర్ పోర్టులు, సీ పోర్టులకు సమాచారం అందించారు.

# పోలీసులపై జగన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు..!

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి అన్నీ వర్గాల వారిని మోసం చేశారని దుయ్యబట్టారు. హామీల అమలు, పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టినా హామీల అమలు జరగలేదని మండిపడ్డారు. టీడీపీ నేతలు ప్రజల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ పాలన కొనసాగుతోందని జగన్ ఫైర్ అయ్యారు.

# వైయస్ జగన్కి భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

- మొదటి పేజీ తరువాయి

**ఇంకా ఆయనేమన్నారంటే..**

రామగిరి మండలంలో వైయస్ఆర్సీపీ నాయకుడు లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి న్యాయం చేయాలనే ఉద్దేశంతో పాపిరెడ్డిపల్లెకు వెళ్లిన వైయస్ జగన్కి భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రతిపక్ష నాయకుడికి భద్రత కల్పించాల్సిన ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది. అంతే కాకుండా జగన్ పర్యటనపై హెూంమంత్రి అనిత అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. లోపాలను సరిద్దిద్దుకుంటామని కానీ, నిర్లక్ష్యానికి కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని కానీ హెూంమంత్రి చెప్పకపోవడం చూస్తుంటే జగన్ భద్రత విషయంలో ప్రభుత్వ వ్యవహారశైలిపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. జగన్ను పులివెందుల ఎమ్మెల్యే అని మాట్లాడినంత మాత్రాన ఆయనకున్న ప్రజాదరణను ఏమాత్రం తగ్గించలేరని గుర్తించుకోవాలి. రోజూ ఏదొక మూలన రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నా ఈ హెూంమంత్రికి బాధితులను పరామర్శించే తీరిక ఉండదు. వైయస్ జగన్ ప్రజలకు అండగా నిలబడితే ఆయన్ను విమర్శించడానికి మాత్రం మీడియా ముందు వాలిపోతుంటారు. ఈ రాష్ట్రంలో నివాసమే ఉండని వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా వైయస్ జగన్ గురించి ఆరోపణలు చేయడం విడ్డూరం. పేరులో ఉన్న సత్యం ఆయన మాటల్లో ఏనాడూ కనపడదు. రాజకీయ భిక్ష పెట్టిన జగన్ ని ఉద్దేశించి మాట్లాడే స్థాయికి ఎంపీ కృష్ణదేవరాయలు తెగబడ్డాడు. కేంద్రానికి తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నాడు.

**టీడీపీకి తొత్తుల్లా వ్యవహరిస్తున్నారు**

రామగిరి ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత అనైతికంగా వ్యవహరిస్తే, పరిటాల కుటుంబానికి ఎస్సై సుధాకర్ తొత్తులా వ్యవహరించి వైయస్సార్సీపీ ఎంపీటీసీలపై బెదిరింపులకు దిగాడు. పాపిరెడ్డిపల్లెలో వైయస్సార్సీపీ కార్యకర్తల ఇళ్లపై టీడీపీ కార్యకర్తలు దాడులు చేస్తుంటే వారిపై కేసులు నమోదు చేయకుండా బాధిత కుటుంబాలపైనే కేసులు నమోదు చేసిన నీచంగా వ్యవహరించాడు. రాష్ట్రవ్యాప్తంగా కొంతమంది ఎస్సై సుధాకర్ లాంటి పోలీసులు చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. కూటమి ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను సొంత ప్రైవేటు సైన్యంలా వాడుకుంటూ వైయస్సార్సీపీ నాయకులను వేధింపులకు గురిచేస్తున్నారు. ఎన్నికలు పూర్తయినప్పుడు భయంతో రాష్ట్రం విడిచి వెళ్లిన కుటుంబాలు 10 నెలల తర్వాత కూడా నేటికీ గ్రామాల్లో అడుగు పెట్టలేని భయానక వాతావరణం రాష్ట్రంలో కనిపిస్తోంది.

**రాష్ట్రంలో గాడితప్పిన శాంతిభద్రతలు**

రాష్ట్రంలో శాంతిభద్రతలు అనేవి ఉన్నాయా అనే అనుమానం కలుగుతోంది. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఉంటే రాష్ట్రంలో నడిరోడ్డు మీద హత్యలు, ఇళ్లపైన దాడులు, మహిళలపై అత్యాచారాలు, యాసిడ్ దాడులు, భూ కబ్జాలు జరిగేవా వైయస్సార్సీపీ నాయకుల మీద పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేస్తుంటే ఇప్పటికే అనేకసార్లు పోలీసులకు కోర్టులు మొట్టికాయలు వేసిన దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ మీద సీఎం చంద్రబాబు దృష్టిసారించాలి. రాప్తాడు లాంటి ఘటనలు రాష్ట్రంలో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్ధానాలు ఇకనైనా నెరవేర్చకపోతే దారితప్పిన ఈ శాంతిభదత్రలు మీకే ప్రమాదంగా పరిణమించినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# నితీశ్ కుమార్ను ఉపప్రధానిగా చూడాలనుకుంటున్నాను

**ఎన్డీయేకు నితీశ్ చేసిన సేవలు వెలకట్టలేనివన్న అశ్విని కుమార్ చౌబే**

**సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్య**

**ఆయన సేవలను గుర్తించి పదవి ఇవ్వాలని వ్యాఖ్య**

**పెన్ పవర్ డెస్క్:**కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్వినీ కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు.

అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు.

ఈ ఏడాది చివరలో బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.



# ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ లో ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ. లక్ష కోట్ల లావాదేవీలు జరిగాయని చెప్పారు. దీనిపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు. మద్యం నాణ్యతపై 13 రకాల పరీక్షలను 5 ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏపీ సరిహద్దుల్లో మద్యం అమ్మకాలు పెరిగాయని, దీనివల్ల రాష్ట్రానికి మరింత ఆదాయం వస్తోందని తెలిపారు. బెల్టు షాపులపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు.

వైసీపీ హయాంలో అక్రమ కేసులు పెడుతూ రెచ్చిపోయారని... తాను కూడా 44 రోజుల పాటు రాజమండ్రి జైల్లో ఉన్నానని కొల్లు రవీంద్ర తెలిపారు. టీడీపీని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వస్తే కూటమి నేతల తలలు తీస్తామని ఒక మాజీ మంత్రి అన్నారని... అలాంటి వాళ్లపై కచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు

**పెన్ పవర్ డెస్క్:**రాప్తాడు వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డిపై రామగిరి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. జగన్ పర్యటన సందర్భంగా హెలీప్యాడ్ వద్ద చోటుచేసుకున్న తోపులాటలో గాయపడ్డ కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తోపుదుర్తిపై కేసు నమోదు చేశారు. హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన బ్యారికేడ్లు సరిగా లేవని తోపుదుర్తి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు.

హెలీప్యాడ్ నిర్వహణ సరిగా లేదని ప్రకాశ్ రెడ్డికి డీఎస్పీ స్వయంగా చెప్పారని పోలీసులు చెబుతున్నారు. హెలీప్యాడ్ వద్దకు వైసీపీ కార్యకర్తలందరూ వెళ్లాలని తోపుదుర్తి చెప్పారని... ఈ సందర్భంగా హెలీప్యాడ్ వద్ద డీఎస్పీతో ప్రకాశ్ రెడ్డి వాగ్వాదానికి దిగారని పోలీసులు తెలిపారు. ప్రకాశ్ రెడ్డి రెచ్చగొట్టడంతోనే జగన్ వచ్చినప్పుడు బ్యారికేడ్లను తోసుకుని వైసీపీ కార్యకర్తలు వెళ్లినట్టు పోలీసులు చెబుతున్నారు.

# జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారు

**పెన్ పవర్ డెస్క్:**రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి పర్యటనలో పోలీసులపై వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులను గుడ్డలు ఊడదీయిస్తానని జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసుల అధికారుల సంఘం కూడా తప్పుబట్టింది. జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది.

మరోవైపు జగన్ వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి విమర్శలు గుప్పించారు. నాలుగో సింహంగా పరిగణించే పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని చెప్పారు. పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆమె అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మహిళ అనే విచక్షణ కూడా లేకుండా జగన్ మాట్లాడారని మండిపడ్డారు. పోలీసు వ్యవస్థలో దాదాపు 5 వేల మంది మహిళలు ఉన్నారనే విషయాన్ని జగన్ గుర్తించాలని చెప్పారు. పోలీసులందరినీ కించపరిచేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. పోలీసు వ్యవస్థకి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

# మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ సమావేశంలో కారుమూరి మాట్లాడుతూ... కూటమి నేతలను నరుకుతామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను పెద్దిరెడ్డి దగ్గరకు వెళ్లానని... కూటమి ప్రభుత్వం ఏం చేసినా కూడా దాన్ని దాటి ప్రజలు వైసీపీకి ఓటు వేస్తారని చెప్పానని తెలిపారు. తమపై కక్ష పెట్టుకోవద్దని టీడీపీ నాయకులు కూడా అడుగుతున్నారని... అది మాత్రం జరగదని... గుంటూరు ఇవతల వాళ్లను ఇంట్లో నుంచి లాగి కొడతామని... గుంటూరు అవతలి వాళ్లను నరికిపారేస్తామని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కారూమూరి వ్యాఖ్యలపై గుంటూరులోని టీడీపీ నేతలు కనపర్తి శ్రీనివాసరావు, మద్దిరాల మ్యానీ, అడకా శ్రీను ఫిర్యాదు చేశారు. నగరపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు ఆయనపై పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు రావాలని కారుమురికి నోటీసులు ఇస్తామని పోలీసులు తెలిపారు.

# పూలే, అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి




: జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 10 :** మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతిరావు పూలే, 14న డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయా తేదీల్లో ఉదయం 9.00గం.లకు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు సమర్పణ, అనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి వేదిక, ఇతర ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేడుకల్లో జిల్లా అధికారులతో పాటు ప్రజలు, లబ్ధిదారులు భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఇందులో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజిలు వంటి మెగా చెక్కుల పంపిణీ ఉండాలని, వీటిని డీఆర్డీఎ, మెప్మా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఆదరణ యూనిట్ల పంపిణీ, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు, యూనిట్లు పంపిణీని ఆయా అధికారులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గృహ నిర్మాణ సంస్థ,వ్యవసాయ,పశుసంవర్ధక, విభిన్న ప్రతిభావంతుల శాఖల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి యూనిట్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. డా. బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజున ఆయన చరిత్రను తెలియజేసేలా ఛాయాచిత్ర ప్రదర్శనను ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటుచేయాలని, ఈ ప్రదర్శనను జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, డిఐపిఆర్ఓలు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎస్సీ సామాజిక వర్గానికి అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థల పథక సంచాలకులు ఎం.సుధారాణి, కె.రామచంద్రరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎల్.రమేష్, డీఎల్డీఓ రమేష్ రామన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్ ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సదస్సు జయప్రదం చేయండి



**అరకులోయ పెన్ పవర్ 10 :**ఈనెల 12వ తేదీన విశాఖపట్నం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో విద్యుత్ కాంట్రా క్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారం కై రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు తెలిపారు ఈ మేరకు గురువారం అరకు వెళ్లి మండలంలో కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. విద్యుత్ సంస్కరణ పేరుతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటుకరించాలని కుట్రను కార్మికులందరూ ఐక్యంగా తిప్పి కొట్టాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత విద్యుత్తును మన రాష్ట్రంలో ఆదోని, అంబనీలకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్ర చేస్తుందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు పిఆర్సి ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకే రకం పనిచేసే కార్మికులకు నాలుగు రకాలు వేతనాలు తగ్గించి ఇస్తున్నారని అన్నారు. తక్షణం ఖాళీ పోస్టుల్లో ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న కాంట్రాక్ట్ కార్మికులను పోస్టులు భర్తీ చేసి రెగ్యులర్ చేయాలని తెలిపారు ప్రతి సబ్ స్టేషన్ లో వాచ్మెన్ పోస్టు ఉండాలని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఒకే రకమైన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు 12న జరిగే రాష్ట్ర సదస్సులో ప్రైవేటీకరణ కార్మికుల సమస్యలు పరిష్కారం కై పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆలోచనతో ఈ సదస్సులో ప్రణాళికలు రూపొందిస్తారని ఈ సదస్సును జయప్రదం చేయాలని వేపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి



**చోడవరం పెన్ పవర్ రిపోర్టర్ ఏప్రిల్ 10:** జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి

సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో 12500 మంది రైతులు 20 వేల ఎకరాలలో మామిడి పంటను సాగుచేస్తున్నారని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నులు పంటను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని, సబ్బవరం మండలం పినగాడి వద్దగల రయిపనింగు ఛాంబర్లను వినియోగించుకొనే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా మామిడి పండ్ల సీజను మొదలవుతున్న కారణంగా మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు. అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని, వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అదికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాన్నారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీచేయాలన్నారు.

నర్సీపట్నం మరియు పాయకరావుపేట మార్కెట్ యార్డులు, విశాఖపట్నం రైతుబజార్లలో గల రయిపెనింగు చాంబర్లను వెంటనే వినియోగం లోనికి తీసుకురావాలని మార్కెటింగు శాఖ అదికారులను ఆదేశించినట్లు తెలిపారు.

# రైతుల ఆకలి కేకలు వినిపించడం లేదా ?

- రైతు అన్నా.పేదలన్నా చంద్రబాబుకు అయిష్ట త ?
- 75 రోజుల ఉపాధి వేతనాలు తక్షణమే విడుద ల చేయాలని డిమాండ్
- మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భద్రతపై మాకు అనుమానం ఉంది
- రాష్ట్ర శాసనమండలి విపక్ష నేత బొత్స సత్య నారాయణ ప్రెస్ మీట్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 10 :** ఒక మాజీ సీఎం పర్యటనకు తగిన సెక్యూరిటీ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెం దింది.దీనిపై కేంద్రానికి లేఖ రాశాము 75 రోజుల ఉపాధి వేతనాలు తక్షణమే విడుదల చేయాల ని డిమాండ్.రూ. 700 కోట్లు కూడా కూలీలకు విడుదల చేయని ప్రభుత్వం ఎలా పాలన చే స్తుంది..ప్రజాస్వామ్య బద్ధంగా ప్రభుత్వం పాలన చేయకుంటే..శ్రీలంక, బెంగాల్ లో జరిగిన ఉద్య మాలు చూశాం..లేదంటే ఏపీ లో కూడా అవే రిపీట్ అవుతాయి.రాప్తాడు పర్యటన ఒక్కటే కాదు..గుంటూరు మిర్చియార్డ్, నంద్యాలలో మ హానంది పర్యటనలో కూడా మాజీ సీఎం వైఎస్ జగన్ కు భద్రత కల్పించడంలో ఈ ప్రభుత్వం వైఫల్యంగానే చెప్పుకోవచ్చు.ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశాము. కేంద్ర హెూంమంత్రి శాఖ,పీ.ఎం మోదీ ను మళ్ళీ కోరతాం..మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి సరైన భద్రత కల్పించా లని డిమాండ్ చేస్తాం..కృష్ణ దేవరాయలు ఒక ఎంపీ స్థాయిలో ఉండి..మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పట్టుకుని ప్రొఫెషనల్ కిల్లర్ మాట్లా డారు..ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ నడిపే వ్యక్తి ఇలా సంస్కార హీనంగా మాట్లాడడంసరికాదు..

పరిపాలన గాలికి వదిలేసి మాజీ సీఎం పై ఇలా దూషణలకు దిగుతారా.చోడవరం షుగర్ ఫ్యాక్ట రీ లో ఈ రోజు రేపటిలో షుగర్ క్రసింగ్ ఆగిపో తుంది. 75 రోజులు అయింది వారికి వేతనాలు లేవు..పది అబద్ధాలు చెప్పి అధికారంలోకి వస్తే సరిపోతుంది అని అనుకుంటే సరికాదు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి రక్షణ కలిపించాలని కోరు తున్నాం.1100 మంది మఫ్టీలో సెక్యూరిటీ ఇ చ్చారా.ఎక్కడ సెక్యూరిటీ కల్పించారు,ఒక సెల బ్రిటీ వచ్చినప్పుడే పోలీసులు అంత హంగామా చేస్తారే..ఒక మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వస్తె సెక్యూరిటీ కలిపించరా.పోలీసులకు ఫ్యాషన్ అయిపోయింది.అలా మాట్లాడిన వారి పై తక్షణమే చర్యలు తీసుకుంటే తరువాత ఇలాంటివి రిపీట్ కావు.

# స్వచ్ఛత.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం





- సందర్శకుల నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు
- “కంప్లయింట్బాక్స్”ను “సలహాలు అభిప్రాయా లు బాక్స్లుగా మార్చాలని
- రుషికొండ బీచ్ ను మరింత సుందరంగా తీర్చిది ద్దాలి.
- పర్యాటకులకు అన్ని రకాల సమాచారం తెలి పేలా ఇన్ఫర్మేషన్ సెంటర్ నెలకొల్పాలి
- బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా సాగర్ నగర్ బీచ్ ను కూడా అభివృద్ధి చేయాలి
- బీచ్ మ్యానేజ్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, ఏప్రిల్ 10 :**రుషికొండ, సాగర్ నగర్ బీచ్ ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. రుషికొండ బీచ్ లో మరిన్ని ఆధునిక వసతులు కల్పించాలని, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ నెల కొల్పాలని సూచించారు. సందర్శకుల సౌకర్యా లు, ఇతర సమాచారాన్ని తెలిపే విధంగా ఎక్క డికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. బ్లూఫ్లాగ్ పునరుద్ధరణ నేపథ్యంలో గురువారం ఉదయం రుషికొండ బీచ్ ను సంద ర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించి భవిష్యత్తు కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. బ్లూఫ్లాగ్ బీచ్ లో పని చేస్తున్న సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. సాగర్నగర్ బీచ్ ను కూ డా బ్లూఫ్లాగ్ ప్రమాణాలకు అనుగుణంగా అభి వృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించాల ని పేర్కొన్నారు. రుషికొండ బీచ్ లో మెరైన్ ట వర్ పునరుద్ధరణ, మెట్ల నిర్మాణం, లైటింగ్ ఏర్పాటు, శౌచాలయాల నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, నీటి సరఫరా వ్యవస్థ వంటి పెండింగ్ పనుల పురోగతిని సమీక్షించిన ఆయన వీలైనం త త్వరగా పనులను పూర్తి చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పరిశు భ్రత చర్యలను పక్కాగా చేపట్టాలని, చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రోత్సహించడానికి, చెత్త బుట్ట లపై ఎరుపు, ఆకుపచ్చ రంగుల స్టిక్కర్లను అతి కించాలని, బీచ్ మెట్ల వెంబడి అందంగా కని పించేలా తోట కుండీలు (పాట్స్) ఏర్పాటు చే యాలని జీవీఎంసీ అధికారులకు సూచించారు. సందర్శకుల నుంచి వచ్చే ఫిర్యాదులతో పాటు, వారి విలువైన సలహాలు, సూచనలు, అభిప్రా యాలను స్వీకరించడానికి ప్రస్తుతం ఉన్న “కంప్లయింట్బాక్స్”ను “సలహాలు – అభిప్రాయా లు బాక్స్లుగా మార్చాలని పర్యాటక శాఖ అధి కారులను ఆదేశించారు. మొక్కలను పరిరక్షిం చడానికి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయ డంతో పాటు, వాటి ప్రాముఖ్యతను తెలియజే సేలా సూచిక బోర్డులను చెప్పారు. ఈత నిషేధి త ప్రాంతాలను స్పష్టంగా గుర్తించేలా సూచికల ను ఏర్పాటు చేయలన్నారు. సందర్శకులు సేద తీరడానికి అనువుగా వెదురుతో చేసిన బెంచీల ను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని చెప్పా రు. రెండో లైఫ్గార్డ్ టవర్కు అవసరమైన పరిక రాలను సమకూర్చాలని, లైఫ్గార్డ్లు బీచ్ను బాగా గమనించడానికి వీలుగా వారికి ఎత్తైన కుర్చీలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.గ్రే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అన్ని అంశాలను, సంఘటన లను పొందుపరిచేలా ప్రత్యేక రిజిస్టర్ను నిర్వ హించాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రాంతీయ సంచాలకులు, కార్యనిర్వహణ అధికారి జగదీ శ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుధాసాగర్, జీవీఎంసీ, వీఎంఆర్డీఏ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, విద్యుత్, మత్స్య, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక సమావేశం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 10**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకృతి వ్యవసాయంపై అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తాహసిల్దార్ రామకృష్ణ మండల వ్యవసాయ శాఖ అధికారి మధుసూదన్ రావు, మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం ఏపీఓ రాంప్రసాద్, స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలను వివరించారు.

ప్రకృతి వ్యవసాయం అంటే, రసాయనాలను ఉపయోగించకుండా, జీవవైవిధ్యాన్ని పెంచుకుంటూ, పర్యావరణాన్ని కాపాడుతూ చేసే వ్యవసాయం. ఇది సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం అని కూడా పిలువబడుతుంది తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రత్యేకతలు వివరిస్తూ పంటలు, చెట్లు, పశువులను క్రియాత్మక జీవవైవిధ్యంతో అనుసంధానించడం,

వనరుల పునర్వినియోగం,

పొలంలో వనరుల ఆప్టిమైజేషన్ జీవుల వైవిధ్యాన్ని, జీవుల వివిధ దశలను, నెలలో గల సూక్ష్మజీవుల పనితనాన్ని వృద్ధి పరచడం

భూసారాన్ని పెంచుకోవడం

ఆరోగ్యకరమైన పంట దిగుబడుల సాగు అని వివరించారు.మండలాన్ని ప్రకృతి వ్యవసాయ మండలం గా మార్చాలని, రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలకు మార్కెట్లో మంచి ధరలు ఉంటాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన దిగుబడులను( పంటలను) ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఏఈ ఎస్ఎంఐ, వెటర్నరీ శాఖ అధికారులు, విలేజ్ అసిస్టెంట్లు,వీఆర్వోలు, పంచాయతీ సెక్రెటరీలు, రైతులు,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ప్రభుత్వ ప్రాంతీయ కళ్ళ ఆసుపత్రి

- వైద్యులు సత్వర వైద్యం అందేలా చర్యలు
- సెల్ ఫోన్ ప్రభావిత కళ్ళ జబ్బులకు సత్వర వైద్యం అందించండి
- ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం





**విశాఖ దక్షణం, పెన్ పవర్ ఏప్రిల్ 10** :సెల్ ఫోన్ ప్రభావంతో నెలకొనే వివిధ కళ్ల జబ్బు లకు గురయ్యే పిల్లలకు ప్రభుత్వ ప్రాంతీయ కళ్ళ ఆసుపత్రి వైద్యులు సత్వర వైద్యం అందే లా చర్యలను ముమ్మరం చేయాలని ఆంధ్రప్రదే శ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం సూచించారు. గురు వారం సీతమ్మపేటలో గల రెడ్నం సూర్య ప్రసా దరావు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఆసు పత్రి సూపరింటెండెంట్ వి.మీనాక్షి, ఇన్చార్జి ఆర్ఎంఓ వాసుపల్లి శ్రీలక్ష్మి ల నేతృత్వాన సందర్శించారు,ఈ ఏడాది జనవరిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో ఏర్పాటైన పిల్లల ప్రత్యేక ఓ.పి.చీ టీల కేంద్రాన్ని,వైద్యుల తనిఖీ గదిని, పిల్లల శస్త్ర చికిత్సల వార్డులను పరిశీలించారు,పిల్లల ఓ.పి.ఎంత వస్తుంది,వారిని అక్కున చేర్చుకొని వైద్యం అందిస్తున్న తీరు తెన్నులను వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది నుండి అడిగి తెలుసు కున్నారు,ప్రధానంగా పిల్లల కంటి వ్యాధులు ఏ రూపంలో వస్తున్నాయి,సెల్ ఫోన్ ప్రభావం ఎంత వరకు ఉందో వివరాలు రాబట్టారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదే శాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక పిల్లల ఓ.పి,క ళ్ళ పరీక్షల తనిఖీ గది,శస్త్ర చికిత్సల అనంత రం ప్రత్యేక వార్డు,బెడ్లు ఏర్పాటు చేయడం వల్ల చక్కని ఫలితాలు అందుతుండటం బాలల హక్కుల పరిరక్షణ విజయంగా భావిస్తున్నామని చెప్పారు,అలాగే ప్రధానంగా సెల్ ఫోన్ ప్రభావం తో ఓ పి ద్వారా వచ్చే పిల్లలకు త్వరిత గతిన వైద్యం అందించే విధంగా వైద్యులు చర్యలు చేపట్టాలని సూచించినట్టు తెలిపారు,అలా సెల్ ఫోన్ల అనర్థాలపై వైద్యులు బృందాలుగా ఏర్ప డి పాఠశాలల్లో ను,పౌర సమాజంలో విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.మీనాక్షి మాట్లాడుతూ ఇటీవల కాలంలో త మ ఆసుపత్రిలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హ క్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలను అమలు వివిధ బాలల హక్కులు,వారి సంక్షేమానికి పూర్తి మద్దతునిచ్చేల చర్యలు చేపడుతున్నామని అన్నారు,బాలల్లో ఏర్పడే వివిధ కంటి వ్యాధు లతో పాటు సెల్ ఫోన్లు,ఇతర పరికరాలతో ఎదురయ్యే వివిధ వ్యాధులకు ప్రత్యేకంగా వై ద్యంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్స లు చేసేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగానే ఉంటామని చెప్పారు.

సీతారాం వెంట ఆసుపత్రి వైద్యులు,పారా మెడి కల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మన్యం జిల్లాకు 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికేట్స్


- ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలి
- వైద్యారోగ్య శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించిన కలెక్టర్



**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, ఏప్రిల్ 9** : జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (సబ్ సెంటర్లు) కు గతంలో ఎప్పుడూ లేనివిధంగా 12 జాతీయ నాణ్యత హామీ ప్రమాణ సర్టిఫికెట్స్ వచ్చే విధంగా కృషిచేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులను సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ గురువారం అభినందించారు. మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ లకు చెందిన కేంద్ర ప్రభుత్వ వైద్య ఉన్నత అధికారులు జిల్లాలోని 15 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో (సబ్ సెంటర్లు) ఉన్న మౌలిక వసతులు, రోగులకు సిబ్బంది అందించే వైద్యసేవలలో నాణ్యతలతో పాటు మందులు పంపిణీ, టీకాలు వేయడం, గర్భిణీలకు ఆరోగ్య పరిరక్షణ తదితర విభాగాల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గల నేషనల్ హెల్త్ సిస్టం రీసోర్ సెంటర్ (ఎన్ ఎస్ ఆర్ సి) పరిశీలనలో 12 సబ్ సెంటర్లు ద్వారా సంతృప్తికరమైన సేవలు అందుతున్నట్లు నేషనల్ హెల్త్ రిసోర్స్ సెంటర్ ఉన్నతాధికారులు గుర్తించారు. ఆయా సబ్ సెంటర్ లకు నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ సర్టిఫికెట్స్ ను మంజూరు చేశారు. ఒకేసారి జిల్లాలో 12 సబ్ సెంటర్ లకు ఎన్క్వాస్ సర్టిఫికెట్లు మంజూరు కావడం, ఇందులో గిరిజన ప్రాంతాల్లో గల సబ్ సెంటర్లు ఎక్కువగా ఉండటం పట్ల జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, దీనికి కృషి చేసిన అందరినీ అభినందించారు. ఇదే స్ఫూర్తితో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా గిరిజన ప్రాంతాలు, మైదాన ప్రాంతాల ప్రజలకు అవసరమైన నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావు ఆధ్వర్యంలో ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డా. రఘు, జిల్లా టిబి అధికారి డా. వినోద్, ఉమ్మడి జిల్లా క్వాలిటీ ఎస్యురెన్స్ అధికారి కే శ్రీనివాస్, జిల్లా పబ్లిక్ హెల్త్ కన్సల్టెంట్ డా. డి రమణ కుమార్ (రఘు) క్వాలిటీ మోనిటరింగ్ జిల్లా కన్సల్టెంట్ డా. మణికంఠ జిల్లా కలెక్టర్ ను కలిసి జిల్లాకు లభించిన ఎన్క్వాస్ సర్టిఫికెట్లు గురించి వివరించారు.

## బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు




**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 11** :మండలంలో మడ్డువలస గొర్రెల శ్రీరాములు నాయుడు ప్రాజెక్టుకు ఆనుకొని ఉన్న సంజీవిని కొండపై వేలసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పరిసర గ్రామాలైన మగ్గురు వాణిఅగ్రహారం సంగాం సరసనపల్లి మడ్డువలస జగన్నాథవలస పలు గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారికి టెంకాయపాలాభిషేకాలు పంచ అమృతాలతో స్వామివారికి అభిషేకాలు చేస్తూ పూలు బిల్వపత్రులతో స్వామివారిని పూజించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జీవీఎంసీ జనసేన పార్టీ కార్పొరేటర్ల తో

సమావేశం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 10** :విశాఖజిల్ల కార్యాలయం లో విశాఖ జిల్లా అద్య క్షులు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ గారు సూచనలు మేరకు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి వసంత లక్ష్మి అధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ డిప్యూటీ మేయర్ అవిశ్వా సం పై 11 మంది కార్పొరేటర్లు తో సమావేశం జరిగింది ఈ సమావేశంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ జనసేన కార్పొరేటర్లు ఏకాభిప్రాయం తో అవిశ్వాసంకి సపోర్ట్ చేయాలి అని తగు సూచనలు ఇవ్వటం జరిగింది. పార్టీ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం గౌరవ పెద్దలు శ్రీ పవన్ కల్యాణ్ గారు మాటే అందరికి శిరోధైర్యం అని చెప్పటం జరిగింది. ఇం దులో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద్, కార్పొ రేటర్లు మూర్తి యాదవ్ కందుల నాగరాజు, సా దిక్ , లీలావతి, మేరీ జోన్స్, ఉషశ్రీ, పూర్ణ శ్రీ , బట్టు సూర్యకుమారి, కంటిపాము కామేశ్వరీ పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన విశాఖ ఫార్మాసిటీ ఎండి డా"పిపి లాల్ కృష్ణ.





**పరవాడ(పెన్ పవర్):ఏప్రిల్ 10:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ రామ్కీ కమర్షియల్ క్లబ్ దగ్గర ఉన్న బస్ స్టాప్ వద్ద చలివేంద్రాన్ని విశాఖ ఫార్మాసిటీ ఎండి డా"పి. పి. లాల్ కృష్ణ గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట పాద చారులు, వాహన దారులు, విశాఖపట్నం సిటీకి వచ్చే ఉద్యోగుల సౌలభ్యం కోసం సామాజిక బాధ్యతలో భాగంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పరిపాటిగా వస్తుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.చల్లటి మజ్జిగ, మంచినీరు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చలివేంద్రంలో సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు, పాదచారులు, వాహనదారులు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఫార్మసిటీ డీజీఎం గిరిధర్ రావు భక్షి, లైజనింగ్ ఏజీఎం రాఘవరెడ్డి, రామ్ కి ఫౌడేషన్ డిప్యూటీ హెడ్ డా"శ్రీకాంత్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళి చేసుకుంటానని నమ్మించిన మోసం చేసి అత్యాచారం, మోసగించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష, రూ.10,000 జరిమానా

మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇ.నర్సింహ మూర్తి



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఏప్రిల్ 10** : విజయనగరం జిల్లా మహిళా పోలీసు స్టేషను లో 2021 సంవత్సరంలో నమోదైన అత్యాచా రం, నమ్మించిమోసగించిన కేసులో నిందితుడైన విజయనగరం పట్టణానికి చెందిన మొయిద పైడిరాజుకు విజయనగరం 5వ ఎడిజె మరియు మహిళా కోర్టు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.10,000/-లు జరిమానా విధిస్తూ ఏప్రిల్ 10న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇ.నర్సింహ మూర్తి తెలిపారు.విజయనగరం పట్టణం దాస న్నపేటకు చెందిన నిందితుడు మొయిద పైడిరా జు అనే వ్యక్తి పట్టణానికి చెందిన ఒకామెను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి, అత్యాచారంకు పాల్పడినట్లుగా ఆమె ఇచ్చిన ఫిర్యాదు తో మహిళా పోలీసు స్టేషనులో 2021 సం?లో అప్పటి ఎస్ఐ పి.శ్యామలాదేవి కేసు నమోదు చేయగా, అప్పటి మహిళా పి.ఎస్ డిఎస్పీ టి.త్రినాధ్ దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయ స్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నా రు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరతగతిన పూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు మొయిద పైడి రాజు ఆమెను పెళ్ళి చేసుకుంటానని నమ్మించిన మోనం చేసినట్లుగా నేరం రుజువు కావడంతో 5వ ఎడిజె మరియు మహిళా కోర్టు న్యాయమూ ర్తి ఎన్. పద్మావతి నిందితుడు పైడిరాజుకి ఒక సంవత్సరం కఠిన కారాగారం మరియు రూ.10, 000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించా రన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూప ణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎన్.శకుంతల

వాదనలు వినిపించగా, విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టరు ఇ.నర్సింహమూర్తి పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబులు జి.సూరపు నాయుడు సాక్షులను సకాలంలో కోర్టులో హాజ రుపర్చారన్నారు.

# పల్లెకి పోదాం కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్10:** ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర పిలుపుమేరకు రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ మురగడ పల్లి గ్రామంలో పర్యటించారు. మండల బిజెపి ప్రధాన కార్యదర్శి చల్లంగి అచ్యుత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మురగడ పల్లి గ్రామంలో పర్యటించిన కృష్ణారావు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ద్రౌపదీ మూర్ము ప్రతిష్టాత్మకంగా ఆదివాసి పీవీటిజి ప్రజల కోసం ప్రవేశపెట్టిన పీఎం జన్ మన్ గృహాలను పరిశీలించి వారితో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గిరిజన ప్రజలకు మారుమూల గిరిజన ప్రాంతాలకు గ్రామ సడక్ యోజన పథకం ద్వారా రహదారి నిర్మాణాలు చేపడుతున్నారని, జల జీవన్ మిషన్ ద్వారా మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నారని, ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధిని కల్పిస్తున్నారని, ఉచిత రేషన్ బియ్యం, ఉచిత గ్యాస్, ఉచిత విద్యుత్ ఇలా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని గిరిజనులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దుక్కిరి ప్రభాకర్ రావు, పాడేరు నియోజకవర్గంలో సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వరరావు, బూడిద పెద్దబ్బాయి, పాంగి రంగా, బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు





- మట్టిగూడ, చంపాపుట్టు, వలజంగి పాఠశాలలో పర్యటన.
- విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై పరిశీలన.
- మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 10.**మండలంలో ఆంధ్ర ఒడిస్సా సరిహద్దు మారుమూల ప్రాంతంలో గల మట్టిగూడ, చంపాపుట్టు వలజంగి పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి కోడా కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన పాత్రికేయులకు తెలిపిన వివరాల ప్రకారం.. మట్టిగూడ, చంపాపుట్, వలజంగి పాఠశాలలో విద్యార్థులు వార్షిక పరీక్షలు నిర్వహణ, మధ్యాహ్నం భోజన పథకం అమలుతీరు, విద్యార్థులు సామర్థ్యాలపై అడిగి తెలుసుకున్నారు. టీచర్స్ లెషన్ ప్లాన్, టీచర్స్ డైరీ, సిలబస్ పూర్తి చేయడం, వర్క్ బుక్స్ టీచర్స్ కరెక్షన్ చేయడం వంటి వాటి మీద పరిశీలన చేశారు. బడి బయట పిల్లల వివరాలు, టీచింగ్ అట్ రైట్ లెవెల్, ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ వంటి కార్యక్రమాల అమలు తీరును పరిశీలన చేశారు . ముఖ్యంగా విద్యార్థులకు సామర్థ్యాలతో కూడిన విద్యను అందించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ పి భాస్కర్ రావు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి సిపిఐ నాయకులు.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 10 పెన్ పవర్:**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిపిఐ నాయకులు పేదలకు ఇంటి స్థలాల కోసం కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు సిపిఎం నాయకులు మాట్లాడుతూ కురుపాం, గుమ్మలక్ష్మీపురం రెండు మండలాల్లో ఇల్లు లేని పేదలకు ఎన్డీఏ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేస్తుంది కానీ వాళు కట్టుకునేందుకు సరైన స్థలాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ప్రభుత్వ భూముల్లో ఇంటి స్థలాలు వారికి కేటాయించి మంజూరు చేయాలని కోరుచున్నాము. అని వారు అన్నారు.ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి ఈ సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యక్రమంలో టి.జీవన్న జిల్లా సహాయక కార్యదర్శి, జి.సూరయ్య కార్యవర్గ సభ్యులు, అలాగే సిపిఐ నాయకులు.మరియు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ లకు పే స్కేల్ అమలు చేయాలి.

## తహసిల్దార్ డి ధర్మరాజుకు వినతి పత్రము



**వంగర పెన్ పవర్ ఏప్రిల్ 10**

వీఆర్ఏ లకు పే స్కేలుఅమలు చేసి, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం వంగర మండల తాసిల్దార్ బి ధర్మరాజుకి ఏపీ రెవెన్యూ సహాయకుల సంఘం (వీఆర్ఏ)ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చి ఈ కార్యక్రమంలో

యూనియన్ మండల అధ్యక్షులు వై , అప్పలస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రభుత్వ లాగా ఇక్కడ కూడా పే స్కేల్ అమలు చేస్తుందని, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తారని ఆశించామని, కానీ గడిచిన తొమ్మిది నెలల్లో కనీసం మా సమస్యల మీద చర్చించే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకనే రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆందోళనకు సిద్ధం కాబోతున్నామని, అందులో భాగంగా కు ఎమ్మార్వో లకు వినతి పత్రం స్థానిక తాసిల్దార్ కు ఇస్తున్న ట్లు తెలిపారు. డి ఏ. ను జీతంతో కలిపి ఇవ్వాలని, నామిని లను రెగ్యులర్ వీఆర్ఏ.లుగా, గుర్తించాలని, నైట్ డ్యూటీలు ఆపాలని, అర్హులైన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ వివి రాజు గారికి వినతి పత్రం సమర్పించి నట్లు. తెలిపారు. ఈ కార్యక్రమంలో

సిహెచ్ దుర్గారావు, కే .పార్వతి, కే. ఉదయ్ కిరణ్ ,ఏ . లక్ష్మడు తదితరులు పాల్గొన్నారు.

## డా.నగేష్ రెడ్డి సేవాశ్రీ పురస్కారంకి ఎంపిక ..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-10,**సాహితి లహరి మరియు మంచిపల్లి సేవా సంస్థ పార్వతీపురం వారు నిర్వహించే శ్రీమతి మంచిపల్లి సత్యవతి స్మారక జాతీయ బాల సాహిత్య పురస్కార ప్రధానోత్సవం కార్యక్రమం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా 13.4.2025 వ తేదీన పార్వతీపురం సూర్యపీఠం లో నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ రంగాల్లో సేవలందించే ప్రముఖులకు పురస్కారాలు అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉత్తమ నేత్ర వైద్య సేవలు అందిస్తున్న నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి కి సేవాశ్రీ పురస్కారంకి ఎంపిక అయినట్లు సంస్థ వ్యవస్థాపకులు డా మంచిపల్లి శ్రీరాములు తెలిపారు.

## మేభ, తలబిరడలో సిసి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం





- రాష్ట్ర ఆర్టీసీ విజయనగరం జోన్ సియ్యారీ దొన్నుదొర ఆదేశాలతో పనులకు శ్రీకారం.
- రెండు గ్రామాలలో 1538 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణానికి మెజర్మెంట్.
- మండల టిడిపి క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ కొచ్చో కామరాజు.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 10.**మండలంలో గల మాకవరం సచివాలయం పరిధిలో మేబా, దొడిపుట్టు గ్రామాలలో సుమారు 1538 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణానికి కొలతలు చేపట్టమని, ఇది త్వరలోనే సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమవుతుందనీ మండల టిడిపి క్లస్టర్ యూనిట్ ఇంచార్జ్ కొచ్చో కామరాజు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కామరాజు పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ఆదేశాలతో దొడిపుట్టు పంచాయతీ తలబిరడ గ్రామంలో 583 మీటర్లు, మాకవరం పంచాయతీ మేభ గ్రామంలో 955 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణానికి పిఆర్ జెఈ, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్ ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో మెజర్మెంట్ తీయడం జరిగిందన్నారు. గ్రామాలలో వర్షాకాలంలో సీసీ రోడ్డు లేక ప్రజలు ఎదుర్కొంటున్న అవస్థలను పరిగణలో తీసుకొని, సిసిరోడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, దీనిపై నిధులు కేటాయించుటకు సానుకూలంగా స్పందించరని, దీంతో పిఆర్ జేఈతో మాట్లాడి మెజార్మెంట్ తీశామన్నారు. రెండు విడతల్లో సిసిరోడ్డు నిర్మాణం చేపడతామని పిఆర్ జేఈ తెలిపినట్లు పేర్కొన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన అన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు దూసుకు పోతుందన్నారు. మండల క్లస్టర్ యూనిట్ ఇన్ ఛార్జ్ కామరాజు తలబిరడ, మేభ గ్రామాలలో సిసి రోడ్డు నిర్మాణానికి చొరవ చూపటం పట్ల ఆయా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ ఉపాధ్యక్షులు దోమ్బు, పెసా కమిటీ కార్యదర్శి మంగ్లాన్న, వార్డ్ మెంబర్ రాందేవుడు, కూటమి నాయకులు లోబ్బో, సీతారాం, వి ప్రసాద్, రామకృష్ణ, సుభాన్, మోహన్, ఉర్దేవ్, ఈశ్వర్, అల్లంగి లైకొన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుశాఖలో పని చేసి, అనారోగ్యంతో మృతి చెందిన ఎ.ఆర్.కానిస్టేబులుకుటుంబానికి“చేయూత”అందజేత




విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఏప్రిల్ 10** :విజయనగరం జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన ఎఆర్ కానిస్టేబులు కుటుంబానికి“చేయూత”ను అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన మొత్తాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఏప్రిల్ 10న జిల్లా పోలీసు కార్యాలయం లో అందజే సారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవ సాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణిం చిన పోలీసు కుటుంబాలు అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుం బాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు పోలీసు శాఖకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు “చేయూత”గా చెక్ ను అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ అన్నారు.జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో కానిస్టేబులుగా పని చేసిన సిహెచ్. గోపాలరావు అనారోగ్య కారణాలతో మార్చి 8న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు ‘చేయూత’గా పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన రూ.1,48,000/-ల చెక్కు వారి సతీమణి సిహెచ్. శారదకు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు జిల్లా పోలీసు కార్యాల యంలో అందజేసారు. ప్రభుత్వం నుండి రావా ల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతా మని, వెంటనే దరఖాస్తు చేయాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జిల్లా పోలీసు కార్యాల యానికి అందజేయాలని జిల్లా ఎస్పీ సూచిం చారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. సౌమ్యలత, డిపిఒ ఎఓ పి.శ్రీనివాసరావు, ఆఫీ సు సూపరింటెండెంట్ రామకృష్ణ, ఆర్ఐ ఎన్.గో పాల నాయుడు పోలీసు అసోసియేషను అడ హాక్ అధ్యక్షులు కే.శ్రీనివాసరావు మరియు పోలీ సు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పార్వతీపురం, కురుపాంలలో మంత్రి పర్యటన

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 10 :** రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి శుక్రవారం పార్వతీపురం, కురుపాంలలో పర్యటించనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:30 గంటలకు కురుపాం మండలం జి శివడ పంచాయతీ జి శివడ రహదారి నుంచి రాముడుగూడ వరకు రూ.90 లక్షలతో నిర్మించిన తారు రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం రాముడుగుడ నుంచి కీడవాయి వరకు రూ.2 కోట్లతో నిర్మించిన తారు రహదారి ప్రారంభోత్సవం చేస్తారు.

## తాగునీటి సరఫరా సమస్య పరిష్కారానికి తగిన చర్యలు

రైతు బజార్ స్థల పరిశీలన,పాఠశాలలను సందర్శించిన ఎమ్మెల్యే గంటా





**భిమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 10** :ఎండాడ, గొల్లలపాలెం పాఠశాలలను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆక స్మికంగా సందర్శించారు. రెండు పాఠశాలల్లో నూ ప్రాథమిక పాఠశాల అడ్మిషన్ల తీసుకోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల్లో అయోమయం నెలకొంటుందని స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. గొల్లల పాలెం పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. గొల్లలపాలెం పాఠశాల భవనం ముందు శిధిలావ స్థలో ఉన్న తుఫాను షెల్టర్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు.రైతు బజార్ స్థల పరిశీలన ఎండాడలో రైతు బజార్ ఏర్పాటుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ఎమ్మెల్యే గంటా పరిశీలించారు. సుభాష్ నగర్ లోని ఖాళీ స్థలం తో పాటు పార్కు స్థలాన్ని కూడా చూశారు. ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో కోరుతున్న రైతు బజార్ ఏర్పాటుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రయత్నాలు వేగవంతం చేశారు. స్థలం ఎంపిక పూర్తయిన తర్వాత సాధ్యమైనంత త్వరగా రైతుబజార్ అందుబాటులోకి తీసుకు వస్తామని గంటా శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు.పారిశుద్ధ్య నిర్వహణపై ఆగ్రహం

ఎండాడ రాజీవ్ నగర్ లో అస్తవ్యస్తంగా ఉన్న పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్రైయిన్లలో నిలిచిపోయిన మురుగు గురించి ఫిర్యాదు చేసినా జీవీఎంసీ పట్టించుకోవడం లేదని స్థానిక మహిళలు చెప్ప గా సంబంధిత సిబ్బందిపై ఎమ్మెల్యే మండిప డ్డారు. మురుగు ఎలా నిలిచిపోయిందో చూడ కుండా కళ్లు మూసుకుపోయాయా అని తీవ్ర స్వరంతో శానిటరీ ఉద్యోగిని మందలించారు. అనంతరం తాగునీటి సరఫరా సమస్య పరిష్కా రానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నీటి ఎద్దడి మరీ ఎక్కువగా ఉంటే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చెట్టి పల్లి గోపీ, శాఖరి శ్రీనివాస్, సారిపల్లి శ్రీను, లొడగల రామ్మోహన్, మంగాదేవి, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## 11 మంది సభ్యులుతో గ్రామ స్థాయి బాలల రక్షణ సంక్షేమ కమిటీ








**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 10:**జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన మహిళా కార్యదర్శి కన్వీనర్ గా గ్రామస్థాయిలో 11 మంది సభ్యులతో బాలల రక్షణ మరియు సంక్షేమ కమిటీ చోడవరం మండలం జుత్తాడా గ్రామపంచాయతీలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగినది దీనిలో బాలల సంరక్షణ విభాగం క్షేత్రస్థాయి కార్యకర్త పి. మంగ మాట్లాడుతూ కమిటీ యొక్క విధులు బాధ్యతలు వారికి తెలియజేశారూ. జిల్లా బాలల సంరక్షణ విధానము ద్వారా వచ్చే స్పాన్సర్షిప్, చైల్డ్ మ్యారేజ్, బాల కార్మికులు, బాలికలపై వేధింపులు, దత్తత కోసం పూర్తి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ,సెక్రెటరీ, వీఆర్వో,%ఘుఅఎ%, ఆశ వర్కర్,స్కూల్ టీచర్, అంగన్వాడీ టీచర్స్, మహిళా పోలీస్ గ్రామ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# చింతపల్లి ఏజెన్సీలో ఇటుకల పండుగ ప్రారంభం





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 10 :-** చింతపల్లి ఏజెన్సీ గ్రామాల్లో ఇటుకల పండుగ శ్రీకారం చుట్టారు.తరతరాల గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన ఆదివాసీ పండుగల్లో అత్యంత ప్రాధాన్యం కలిగినప్రతి ఏటా వేర్వేరుసమయాల్లోవారంరోజులపాటు జరిగే ఈ పండుగ గిరిజనజీవితానికినాటుగానిలుస్తుంది. ఈ పండగ సందర్భంగా గ్రామంలోని పురుషులు వేటకు వెళ్లి అటవీ జంతువులను వేటాడతారు. మహిళలు గ్రామాల సమీపంలోని ప్రధాన రహదారులపై తాడులు, వెదురు కర్రలతో తాత్కాలిక చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి 'తాచేరు' పేరిట వాహనదారుల నుంచి చిల్లర వసూలు చేస్తారు. ఇది గిరిజన సంప్రదాయాన్ని ప్రతిబింబించే ప్రత్యేకతగా నిలుస్తుంది. పండుగలో భాగంగా పురుషులు వెదురు కర్రలతో ఉయ్యాలలు తయారు చేసి మహిళల కోసం ఏర్పాటు చేస్తారు. మహిళలు వాటిలో ఊగి ఆనందిస్తారు. అదే రోజు పురుషులు మహిళలకు ప్రత్యేక విందు ఇచ్చే ఆనవాయితీ ఉంది. వేడుకల మరుసటి రోజు పనసకాయ, కోడి గుడ్డు, కోడి పిల్లలతో వేటకు శ్రీకారం చుడతారు. ఆపై మూడు రోజులపాటు గ్రామంలోని పురుషులందరూ అడవిలో వేటకు వెళ్తారు. వేట ముగిసిన అనంతరం వారు వేటాడిన జంతువులను గ్రామానికి తీసుకువస్తారు. విజయవంతంగా వేటాడిన వారిని గ్రామస్తులు ఊరేగింపుగా తీసుకొస్తారు. వేట లేకుండా ఖాళీ చేతులుగా తిరిగొచ్చినవారి నుంచి జరిమానా వసూలు చేస్తారు. ఈ పండుగలో గ్రామ దేవతల పూజలు కూడా ప్రధానంగా ఉంటాయి. ఇంటింటి నుంచి విత్తనాలను తీసుకువచ్చి పసుపు, కుంకుమలతో గ్రామ దేవతల వద్ద పూజలు చేస్తారు. పూజ అనంతరం కొన్ని విత్తనాలను దేవతలకు సమర్పించి, మిగిలిన వాటిని ఇళ్లకు తీసుకువెళ్తారు. ఈ విత్తనాలతో వ్యవసాయం ప్రారంభిస్తే మంచి పంటలు వస్తాయని గిరిజనులు నమ్మకం. ఇటుకల పండుగను పురస్కరించుకొని మండలంలోని చింతలూరు గ్రామంలోనూ తాచేరు ఏర్పాటు చేసి, చింతపల్లి-నర్సీపట్నం జాతీయ రహదారిపై వాహనదారుల నుంచి చిల్లర వసూలు చేస్తున్నారు. వాహనదారులపై రంగు నీళ్లు చల్లుతూ, గిరిజన పాటలతో మహిళలు సందడి సృష్టిస్తున్నారు.

## సికెల్ సెల్ ఎనిమియా నివారణకు కృషి తప్పనిసరి. డాక్టర్ ప్రసన్న.





**హుకుంపేట పెన్ పవర్ ఏప్రిల్ 10** సికెల్ సెల్ ఎనిమియా నివారణకు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్. సెకెల్ సెల్ ఎనిమియా నివారణ సంయుక్త సంచారకులు. డాక్టర్ ప్రసన్న. డాక్టర్ సోనియా. మరియు డాక్టర్ బాబ్జి అన్నారు. ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి. ఉప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో గురువారం. సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ ప్రసన్న మాట్లాడుతూ. పాడేరు జిల్లా ఆస్పత్రిలో. వ్యాధి నిర్ధారణ పరీక్షలు మరియు మందులు. అందుబాటులో ఉన్నాయని. ఆమె తెలియజేశారు. వ్యాధి అనుమానితులు పరీక్షలు చేయించుకోవాలని. ఆమె అన్నారు. గ్రామాల్లో సిబ్బంది. అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే ఉప్ప ఆరోగ్య కేంద్ర రికార్డులను కూడా పరిశీలించారు. ఫీల్డ్ సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో. ఉప్ప ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేఖ మరియు డాక్టర్ రానా ప్రతాప్. మరియు స్టాఫ్ నర్సులు. ఎం.ఎల్.హెచ్.పి. లు మరియు ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళా రత్న(హంస ) కళా విమర్శ అండ్ పెయిం టింగ్ అవార్డు గ్రహీత

**సీనియర్ రచయిత చలపతిరావుకు బిజెపి పార్టీ నాయకులు ఘన సన్మానం**



**ములగాడ, పెన్ పవర్, ఏప్రిల్ 10** :ఉగాది రోజున రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవ చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా కళా రత్న(హంస ) కళా విమర్శ అండ్ పెయిం టింగ్ పై అవార్డు అందుకున్న మన ప్రాంతవాసి సీనియర్ రచయిత 59 వార్డులో నివాసం ఉం టున్న చలపతిరావుకి భారతి జనతా పార్టీ తరపున విశాఖ వెస్ట్ తరఫున దుస్సాల్వతో సన్మానించి జ్ఞాపకం బహుకరించారు.

ఈ కార్యక్రమంలో దక్షిణామూర్తి,పొలిమేర శ్రీని వాసరావు, కోకి లాగడ్డ విజయబాబు, పొలిమేర హరిత లక్క రాజు రామకృష్ణ, కవులూరు గురు మూర్తి గుత్తుల సతీష్, మల్ల రవి ఎద్దు రాజు సురేష్, బిజెపి కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగిం ది

## 18 సచివాలయాలు యదావిధిగా కొనసాగించాలి

- సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్.
- సిపిఎం నాయకులు పాంగి భీమరాజు, నరసింగరావు పడాల్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 10.**మండలంలో గల 18 సచివాలయాలు యధావిధిగా కొనసాగించాలని సిపిఎం మండల కార్యదర్శి, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, సిపిఎం నాయకులు పాంగి భీమరాజు, నరసింగరావు పడాల్ తో కలిసి మండల అభివృధి అధికారి సూర్యనారాయణ మూర్తి(ఇంచార్జీ) కు వినతిపత్రాని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా త్రినాధ్ మాట్లాడుతూ.. మండలంలో 23 గ్రామ పంచాయతీల పరిధిలో 375 గ్రామాలు ఉన్నాయని, సుమారు 50 వేల జనాభా నివాసం ఉంటున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండే విధంగా 18 సచివాలయాలు ఏర్పాటు చేశారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రేషనలైజేషన్ పేరుతో 18 సచివాలయాలను 9 సచివాలయాలుగా తగ్గించడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. దీంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండదని, దీని వల్ల ప్రజలకు కష్టాలు తప్పవని, ప్రభుత్వం ద్వారా అందే సంక్షేమ పథకాలకు ప్రజలు దూరం అవుతారని తెలిపారు. మండల పరిదిలో చాలా గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేదని, రోడ్డు సౌకర్యం ఉన్న రవాణ సౌకర్యం కూడ లేకపోవటం ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందన్నారు. మారుమూల గ్రామాల నుండి సచివాలయం కేంద్రాల వరకు 15 కిలో మీటర్లు పైగా దూరం ఉన్న ప్రాంతాలు కూడా ఉన్నాయని, అలాంటిది రెండు సచివాలయాలు కలిపి ఒకటే చెయ్యటం అంటే ప్రజలకు అందుబాటులో ఉండే సేవలను దూరం చేయడమే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంతంలో ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా సచివాలయాలను యాదవిధిగా కొనసాగించాలనీ డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో ఉద్యమం చెయ్యక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గోన్నారు.

## నాయకులరా మా కన్నీటి బ్రతుకులు మీకు కనపడవా..

నేడు జ్యోతిరావు పూలే.14 న అంబేద్కర్ జయంతి.నాటి నాయకుల మాటలు నీటి మూటలేనా..

తడి చెత్త పొడి చెత్త మా నేస్తాలు ప్రమాదకరమైన వస్తువులు మా చుట్టాలు

దోమలు రోగాల నడుమ దుర్గంధభరిత,దుర్భర మైన మా జీవితాలు మీకు కనపడవా..









**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఏప్రిల్10**: తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు జై భీమ్ నగర్ లో దశాబ్దాలుగా మురికి కూపంలో దుర్గంధభరిత దుర్భర జీవితాన్ని గడుపుతున్న కడు బీద కుటుంబాలు.ప్రజా ప్రతినిధులు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జమిలి,స్థానికఎన్నికల సమయంలో వీరిని ప్రసన్నం చేసుకుంటారు.ఎన్నికలు ముగిసిన తరువాత వీరి జీవితంలో యదా మామూలే, నేతలు,ప్రజా ప్రతినిధులు మారుతున్నా వీరి జీవితాలలో మార్పు రావడం లేదు.ప్రకృతి విపత్తుల సమయంలో వీరిని సమీప భవనాల్లోకి తరలించడం తరువాత వారి జీవితం యధా మామూలే..

ఓ డి ఏ నిధులతో దశాబ్దాల క్రితం 13వ వార్డులో మార్కెట్ షెడ్లను నిర్మించింది.అవి నిరుపయోగంగా మారడంతో ఆ ప్రాంతంలో నిరుపేదలు మార్కెట్ షెడ్లలో నివాసాలుగా ఏర్పాటు చేసుకొని జీవితం కొనసాగిస్తున్నారు.ఎండకు ఎండుతూ చలికి వణుకుతూ వర్షానికి తడుస్తూ ప్రకృతిని, నేతలను తిట్టుకుంటూ జీవనం కొనసాగిస్తున్న వీరు బ్రతుకులలో ఎన్నటికీ మార్పు రావడం లేదు.ప్రకృతి విపత్తులు భారీ వర్షాలు సంభవించినప్పుడు అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి వారి సంరక్షణకు చర్యలు చేపట్టినంతరం వదిలివేయడంతో స్థానికులు పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు వారినీ అన్ని విధాలుగా అదుకుంటున్నారు.ఇదిలా ఉండగా వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు వారికి నిత్యవసర వస్తువులుఅందజేస్తున్నారు. . కూతవేటి దూరములో ప్రజా ప్రతినిధుల కార్యాలయము ఉన్నప్పటికీ పలుమార్లు అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించినప్పటికీ వీరిని గుర్తించడం గాని వీరిని వేరే ప్రాంతాలకు తరలించడం గాని వీరి నివాసాల కోసం ప్రయత్నించడం కానీ జరగలేదువీరి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. కాసులకు కక్కుర్తిపడే నాయకులకు వీరి కన్నీటి కష్టాలు కనిపించకపోవడం విడ్డూరం.అదేవిధంగా మేయర్,శాసనసభ్యులు, స్థానిక కార్పొరేటర్ వీరిపై దృష్టి సారించకపోవడం విమర్శలకు దారితీస్తున్నాయి.ఎన్నికలు వస్తున్నాయి వెళ్తున్నాయి కాని వీరి జీవితాల్లో మార్పు లేదు.సీట్ల కోసం,పీఠం కోసం పడరాని పాట్లు పడుతూ.. తాత్కాలిక పదవి కోసం అరాటపడుతున ఓ నాయకులారా జీవన పోరాటం సాగిస్తున్న మాలాంటి వారిపై దృష్టి సాధించకపోవడం దురదృష్టకరం. మహానుభావుల ఆదేశాలు ఆశయాలను తుంగలో తొక్కి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామంటూ విగ్రహాలకు పూలమాలలు వేస్తూ సరిపెట్టుకుంటు మమ అంటూ నాయకుల అధికారుల తీరును వారు ప్రశ్నిస్తున్నారు. మా జీవితాలు బాగుపడే కార్యచరణలు చేపట్టండి అంటూ వేడుకుంటున్నారు.



## డిసిసి ఉపాధ్యక్షుడిగా సయ్యపురెడ్డి సత్యనారాయణ



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 10:**అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా వడ్డాదికి చెందిన సయ్యపురెడ్డి సత్యనారాయణ నియమితులయ్యారు.ఈ మేరకు డిసిసి అధ్యక్షులు మీసాల సుబ్బన్న ఆయనకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గురువారం వడ్డాదిలో సత్యనారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడారు.తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఏఐసిసి పెద్దలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిలకు, డిసిసి అధ్యక్షుడు మీసాల సుబ్బన్నకు కృతజ్ఞతలు తెలిపారు.సత్యనారాయణ సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లోపనిచేస్తున్నారు.ప్రస్తుతం వడ్డాది టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.వడ్డాది,పరిసర గ్రామాలలో ఆయన పలు ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు.

## నేతాజీ పాఠశాల తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఫీజులు చెల్లించలేదని పరీక్షలకు 40 మంది విద్యార్థులకు అనుమతించకపోవడం విడ్డూరం.
- పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
- మండల వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ,
- గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, సిపిఎం నేత సోలగం గాసిరం దొర.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 10:**మండలంలో గల నేతాజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం 40 మంది విద్యార్థులకు పరీక్షలు అనుమతించని తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మండల వైస్ ఎంపీపీ పాటు బోయి సత్యనారాయణ, ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, సిపిఎం నేత సోలగం గాసిరాం దొర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజులు చెల్లించటం లేదని పరీక్షలకు అనుమతించక పోవడాన్ని ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. పరీక్ష ఫీజులు బలవంతంగా వసూలు చేసే కన్నా విద్యార్థిని విద్యార్థుల తల్లి దండ్రులకు ముందస్తు చర్యగా నోటీసులు పంపించి సున్నితంగా వసూలు చేయాలి తప్ప ఫీజులు చెల్లించ లేదని పరీక్షలకు అనుమతించకపోవడం చాలా బాధాకరమని, దుర్మార్గమని అన్నారు. వార్తా పత్రికల్లో వచ్చిన కథనాన్ని తెలుసుకొని, జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇటువంటి చర్యలు పునరవృతం కాకుండా మండల విద్యాశాఖ అధికారులు కఠినంగా వ్యవహరించాలని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర నర్సయ్య, శ్రీను, కొర్ర శ్రీను, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం కోర్టు చారిత్రాత్మక తీర్పుపై ప్రజాసంఘాల హర్షం

● పీపీ, ఏఎస్ఐ లకు సత్కారం



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 10:**చోడవరం న్యాయస్థానాల సముదాయం చరిత్ర లోనే ఇటీవల చారిత్రాత్మక తీర్పు వెలువడిన నేపథ్యంలో చోడవరం ప్రజా సంఘాలు హర్షం చేస్తూ.. అభినందనలు తెలిపాయి. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి లో 10 ఏళ్ల కిందట ఒక చిన్నారిని అతి కిరాతకంగా చంపిన సంఘటనలో ముద్దాయికి చోడవరం కోర్టు మరణ శిక్ష విధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని.. అంతటి ప్రతిభ కనబరిచిన అడ్వకేట్ ఉగ్గిన వెంకట రావు, ఏఎస్ఐ అప్పల నాయుడులను అభినందిస్తూ వారిని సత్కరించేందుకు ఫోరం ఫర్ బెటర్ చోడవరం ఆధ్వర్యం లో వ్యవస్థాపకులు ఆర్క్ ప్రసాద్ , బద్రి మహంతి వెంకట రావు నేతృత్వం లో ఫోరం ఉపాధ్యక్షులు అడ్వకేట్ టివి రమణ అధ్యక్షతన న్యాయవాదులు,ఉపాధ్యాయులు,సాహిత్య వేత్తలు,సామాజిక కార్య కర్తల తో ఒక అపూర్వ సంఘటన సమావేశం చోడవరం ప్రేమ సమాజం లో నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పుని స్వాగతిస్తూ వారిద్దరిని ఘనంగా సత్కరించారు. నేటి సమాజం లో ఈ తీర్పు ఒక భరోసా,ఒక ధైర్యాన్ని ఇచ్చిందన్నారు.సత్వర తీర్పులు, కటినాతి కఠినమైన తీర్పులు రావడం కూడా అవసరం అని భావించింది.ముఖ్యం గా యువతలో వారి మానసిక స్థితిలో మార్పు రావాలన్నారు.అందుకు వారిలో వారితో,వారి తల్లి తండ్రులతో అనేక చైతన్య కార్య క్రమాలు నిర్వహిస్తూ..మరో పక్క కఠినమైన తీర్పులు శిక్షలు అవసరం అని వేదిక భావించింది..సన్మాన గ్రహీత అడ్వకేట్ వేంకట రావు మాట్లాడుతూ ఈ కేసు విజయం వెనుక ప్రభుత్వ న్యాయమూర్తులుకి ఎన్ని బెదిరింపులు ఎదురైనా సాక్షులు బలంగా నిలబడడం..న్యాయమూర్తుల తీర్పులు..పోలీసు శాఖ సహకారం..వుందని..ఈ సంఘటన వారిని సైతం కలచివేసిందన్నారు.ఒక సవాల్ గా ఒక సామాజిక భాద్యతగా తీసుకుని చాలా జాగర్తగా చేపట్టడం జరిగిందని తెలిపారు..సమాజం లో కూడా ఇంతటి ఆదరణ ప్రోత్సాహం మమ్మల్ని మరింత భాధ్యు లుగా చేసిందని..ఫోరం ఫర్ బెటర్ చోడవరం సంస్థకు ధన్య వాదాలు తెలియ జేశాసారు..ఫోరం సభ్యులు న్యాయస్థానం తీర్పుని స్వాగతిస్తూ..న్యాయవాది.. పి పిఉగ్గిన వెంకటరావు, ఏఎస్ఐ అప్పలనాయుడు ప్రతిభని,కృషిని అభినందించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు కి అనకాపల్లి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం పొడడం మరింత అభినందనీయం అని కొనియాడింది...సమావేశానికి దేముడు మాస్టారు,లక్కవరం సత్యన్నారాయణ మాస్టారు,తెలుగు పండితులు కొండల రావు,రామయ్య రెడ్డి,గుడిమెట్ల సత్యన్నారాయణ,దిబ్బిడి బిఈటీ త్రినాథ్ రాజు,గోవింద్ మాస్టారు, ప్రాత రాజశేఖర్ ,కన్నయ్య శెట్టి,సదాశివుని రాజు, ప్రేమ సమాజం రాజు,మోహన్ రాజు డిఫెన్స్,చిన బాబు మాస్టారు ప్రెసిడెంట్ పెన్షనర్స్ అసోసియేషన్,బలరాం, అడ్వకేట్స్.చీపురుపల్లి సూర్య నారాయణ.కే.శ్రీనివాస్,జి శ్రీనివాస్,శ్రీనివాస్,వెంకట రావు,దొర,సూర్య,సతీష్,అప్పలనాయుడు,భూపతి రాజు..ఇతర పెద్దలు పాల్గొన్న అభినందించారు.

## సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించాలి




**చోడవరం పెన్ పవర్ రిపోర్టర్ ఏప్రిల్ 10:**

జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి

అనకాపల్లి, ఏప్రిల్ 10: సాంప్రదాయ, సురక్షిత విధానంలో మగ్గబెట్టిన మామిడిపండ్లను మాత్రమే విక్రయించేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలో 12500 మంది రైతులు 20 వేల ఎకరాలలో మామిడి పంటను సాగుచేస్తున్నారని, సుమారు 50 వేల మెట్రిక్ టన్నులు పంటను ఉత్పత్తి చేస్తున్నారని తెలిపారు. ఉద్యానశాఖ అధికారులు పండ్లను మగ్గబెట్టే సురక్షిత విధానాలపై రైతులకు, వ్యాపారులకు తెలియజేయాలని, సబ్బవరం మండలం పినగాడి వద్దగల రయిపనింగు ఛాంబర్లను వినియోగించుకొనే విధంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా మామిడి పండ్ల సీజను మొదలవుతున్న కారణంగా మానవులకు హానికలిగించే కాల్షియమ్ కార్బైడ్ ఉపయోగించి పండ్లు మగ్గబెట్టెవిధానాన్ని పూర్తిగా అరికట్టాలని తెలిపారు. అందుకుగాను రైతులకు, అవగాహన కల్పించాలని, వ్యాపారులకు కార్బైడ్ వినియోగిస్తే తీసుకొనే చర్యలను గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఆహార భద్రతా శాఖ సిబ్బంది అదికంగా శాంపిల్స్ సేకరించాలని, కార్బైడ్ వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయాన్నారు. జిల్లా పంచాయతీ శాఖ, మునిసిపల్ సిబ్బంది చిన్న వ్యాపారులకు కార్బైడ్ వినియోగం వలన కలిగే అనర్ధాలను తెలియజేయాలని, రవాణాశాఖ సిబ్బంది మామిడి పండ్ల రవాణా వాహనాలను తనిఖీచేయాలన్నారు.

నర్సీపట్నం మరియు పాయకరావుపేట మార్కెట్ యార్డులు, విశాఖపట్నం రైతుబజార్లలో గల రయిపెనింగు చాంబర్లను వెంటనే వినియోగం లోనికి తీసుకురావాలని మార్కెటింగు శాఖ అదికారులను ఆదేశించినట్లు తెలిపారు.

జారీః జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, అనకాపల్లి

## అడ్డగోలుగా జాతీయ రహదారి పుట్ పాత్ ఆక్రమణ.







**- విద్యార్థులు, పాదచారుల నడవటానికి దారి లేకుండా దుకాణాలు ఏర్పాట్లు.**

**- పట్టించుకొని హైవే అధికారులు, పంచాయితీ వారు.**

**- కొంత మంది గిరిజనుల అండను చూసి రెచ్చికోతున్న గిరిజనేతరులు.**

**డుంబ్రిగుడ, పెన్ పవర్,ఏప్రిల్ 10:-** మండలంలోని నూతనంగా నిర్మాణం చేసుకున్నా జాతీయ రహదారిలో ఇటివల పాదచారుల సౌకర్యర్థం నడవటనికి ఏర్పాటు చేసినా పూట్ పాత్ లో కొంతమంది అక్రమణ దారులు నడవడానికి తోవ లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకొని వ్యాపారలు చేసుకుంటున్నారు. జాతీయ రహదారిలో ఇరువైపుల పుట్పాత్ ఏర్పాటు చేసి సోలార్ లైట్లను ఏర్పాటు చేసేందుకు హైవే అధికారులు కొంత స్థలం కేటాయించి ఉన్నరు. అయితే మండల కేంద్రంలోని వాటిని పట్టించు కోకుండా పుట్ పాత్ కి అనుకొని దుకాణాలు నిర్మాణాలు చేసుకున్నారు. అంతటితో ఆగాక పుట్పాత్ దుకాణాలు ఏర్పాటుకు లక్షలది రూపాయిలు అడ్వాన్స్ వసులు చేసి గిరినేతరులకు అద్దె ఇచ్చి గిరిజనులకు నడవటనికి ఇబ్బందులు పెడతున్నారు. గిరిజనులు అండతో గిరిజనేతరులు రెచ్చిపోయి అడ్డవాపు లేకుండా డుంబ్రిగుడలో పలు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. గతంలో హైవే పుట్పాత్ పక్కన ఉన్న దుకాణాలు తొలగించాలని అధికారులు నోటిసులు ఇచ్చిన బేఖతారు చేస్తు ప్రస్తుతం ఆ పుట్పాత్నే అక్రమించుకోవడంతో పాదచారులు, గిరిజనులు, విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ఇప్పటికై ఉన్నత అధికారులు స్పందించి రోడ్డులో ఉన్న పుట్పాత్లో దుకాణాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## తల్లి బిడ్డల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి





**పోషణ పక్షఉత్సవం ప్రారంభం**

**ఏప్రిల్ 8నుండి 22 వరకు**

**సిపిడిఓ జివి రమణ**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 10**

చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో ఈరోజు పోషణ పక్వాడ కార్యక్రమం 1000 రోజుల ప్రాముఖ్యత భీమసింగి సెక్టార్ మామిడిపల్లి అంగన్వాడి కేంద్రంలో లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి కొత్తపాలెం సర్పంచ్ సోమ రత్నం మండల వైస్ ఎంపీపీ శారద హాజరైనారు మహిళా గర్భం దాచిన దగ్గర్నుండి శిశువుకు రెండు సంవత్సరాల వరకు మొత్తం వెయ్యి రోజులు ఎంత ప్రధానమైన రోజులు వివరించారు పిల్లల్లో పోషక ఆహారం లోపలు తగ్గించేందుకు చర్యలు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు ఉబ్బకాయల్ని తగ్గించేందుకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు చేసుకునేలా చైతన్య కార్యక్రమాలు , రక్తహీనత నుండి ఎలా బయటపడవచ్చు తెలియజేశారు కిషోర్ బాలికలకు మానసిక శరీర అవగాహన వృత్తి విద్యలనందు పరిపూర్ణత ఎలా సాధించాలో బాల్య వ్యవహారాల వల్ల ఎటువంటి నష్టాలు జరుగుతాయో విపులంగా అవగాహన కల్పించారు గర్భిణీలకు శ్రీ మంత్రం కార్యక్రమం నిర్వహించబడింది బాల పోషణ కిట్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిడిఓ జీవీ రమణి, ఎం రామలక్ష్మి సూపర్వైజర్ గౌహ రున్నిషా, విజయలక్ష్మి రవణమ్మ భువనేశ్వరి మరియు గర్భిణీలు బాలింతలు తల్లులు హాజరయ్యారు

## కొత్త రహదారి పనులను పరిశీలించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.



**గుమ్మలక్ష్మీపురం 10, ఏప్రిల్ పెన్ పవర్ :** ,గొయిపాక పంచాయితీ పరిధిలో గల, గొయిపాక నుండి ఇజ్జకాయి కొండ శిఖర గిరిజన గ్రామం వరకు 6 కోట్లు రూపాయలతో గ్రామీణ ఉపాధి హామీ విధులతో మంజూరై ప్రారంభ పనులు కొనసాగుతున్న ఆరు కిలోమీటర్లు బీ.టీ రోడ్డును, మరియు అలాగే గొయిపాక నుండి మారుమూల గిరిజన గ్రామం టంకు వరకు ఒక కోటి, 80 లక్షల గ్రామీణ ఉపాధి హామీ నిధులతో మంజూరైన బీ.టీ రోడ్లను పార్వతీపురం మన్యం జిల్లా, కలెక్టర్ వారి ఆదేశాల మేరకు పాలకొండ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. రవికుమార్, మరియు పంచాయతీరాజ్ ఏ.ఈ కె.మురళీధర్ గురువారం నాడు పరిశీలించారు. ఈ మేరకు వారు మీడియతో మాట్లాడుతూ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభ దశ నుండి ఇప్పటి వరకు జరుగుతున్న పనులు గూర్చి పరిశీలించటం జరిగిందని అన్నారు, అంతే కాకుండా కూటమి ప్రభుత్వం, మరియు జిల్లా కలెక్టర్ వారు ఆదేశాల మేరకు పనులు వేగవంతం చేసి గిరిజన గ్రామాల ప్రజలకు నూతన రహదారి సౌకర్యం వేగవంతంగా కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి గొయిపాక గ్రామ సర్పంచ్:- కె.లక్ష్మి, గొయిపాక గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ :- అవతారం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చందనోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించా లి






**అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయవంతం చేయాలని**

**ఎవరికీ ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయండి**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 10 :** సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవం ఏప్రిల్ 30వ తేదీన జరగనుం దని, ఈ యాత్రను సజావుగా,శోభాయమానం గా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హ రేంధిర ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడు తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలూ సమన్వయంతో పనిచేయా లని టిక్కెట్ల విక్రయం నుండి వాహనాల నిర్వహ ణ వరకు ప్రతీ అంశాన్ని ప్రణాళికాబద్ధంగా అమ లు చేయాలి అని పేర్కొన్నారు. ఏప్రిల్ 29 సా యంత్రం 6 గంటల నుంచి సాధారణ దర్శనాలు నిలిపివేత చేయనున్నారని, రూ.1000, రూ.30 0 ధరల టిక్కెట్ల విక్రయాన్ని అనుకూల ప్రాంతా ల్లో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు. వాహనాల రాకపోకలను నియంత్రించేం దుకు పాసుల జారీ చేయాలని, కొండపైకి, దిగు వన భక్తుల రవాణా కోసం తగిన సంఖ్యలో ఆర్టీ సీ బస్సుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తాగునీటి, మజ్జిగ కేంద్రాలు, వైద్య శిబిరాలు, మరుగుదొడ్లు విస్తృతంగా ఏర్పాటు చేయాలని సూచించారు.కంట్రోల్ రూమ్, సైన్ బోర్డులు, శాశ్వత పోలీస్ ఔట్ పోస్టు ఏర్పాటు , పార్కింగ్ సమస్య నివారణకు అదనపు స్థలాల అభివృద్ధి చేయాలని తెలిపారు.పోలీస్ కమీషనర్ శంకబ్ర త బాగ్చీ మాట్లాడుతూ చందనోత్సవం జరుగు ప్రతిచోట కొండపై మరియు దిగువ ప్రాంతంలో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నా రు.పార్కింగ్ కోసం అదనపు స్థలాలు కేటాయిం చాలని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో, దేవాదాయ శాఖ అధికారులు, సింహాచలం ఆలయ ఈవో కె. సుబ్బారావు, ఇతర రెవెన్యూ, వైద్య, రవాణా, ఆర్టీసి, జీవీఎంసీ, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.అన్ని విభాగాల మధ్య సమన్వ యం కీలకం అని చెబుతూ, అధికారులు తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ వేడుకను విజయ వంతం చేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.

## జ్యోతిబా పూలే జయంతి ఉత్సవ ఆహ్వానం: చిట్టూరి సత్యనారాయణ రావు



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్ విశాఖపట్నం,ఏప్రిల్ 10:** మనిషిని మహెూన్నతిడి గా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే జ్యోతిబా పూలే. నినాదాన్ని ఆచరణ కార్యసిద్ధికి కృషి చేయాలంటూ పిలుపునిచ్చి 2017 లో జ్యోతిబాపూలే విగ్రహం స్థాపించిన చిట్టూరి సత్యనారాయణ రావు. ఏపీఎస్ఆర్టీసీ లో ఉద్యోగ విరమణ అనంతరం ఆయన సేవలకు మరింత చేరువయ్యారు.ఆయనకు మొదటి నుండి జంతు ప్రేమికుడిగా మూగజీవాలకు నిత్యం త్రాగునీరు ఆహార అందిస్తూ మూగజీవ పై ఉన్న ప్రేమలు చాటుకుంటున్నారు ఆరిలోవ వాకర్స్ అసోసియేషన్ లో కోశాధికారిగా ఉంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఆయన జ్యోతిబా పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అందరినీ పత్రిక ముఖంగా ఆహ్వానం తెలియజేశారు.నేడుఉదయం జరుగునున్న జయంతి వేడుకలను 13 వ వార్డు కనక మహాలక్ష్మి నగర్ లో నిర్వహిస్తున్నట్లు సిహెచ్ రవికుమార్ ఎక్స్ ఆర్మీ, సామాజిక సమరసత్తావేదిక ద్వారా ఆహ్వానం తెలియజేశారు.

## నూతన సి.సి రోడ్డును ప్రారంభించిన ప్రభుత్వ విప్.





**గుమ్మలక్ష్మీపురం 10, ఏప్రిల్ పెన్ పవర్ :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గల యూనియన్ బ్యాంక్ నుండి గడ్డి కోలనీ వరకు గల సిసి రోడ్డును గురువారం నాడు ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసనసభ్యురాలు తోయక. జగదీశ్వరి గారు రిబ్బన్ కట్ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన రహదారుల నిర్మాణాలు, మా కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఆమె అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు :- పాడి సుదర్శన్ రావు, ఏ.ఎం.సీ చైర్మన్ :- కద్రక. కళావతి, డొంకాడ.రామకృష్ణ, వెంపటాపు.భారతమ్మ, చిన్న, రాజేష్, లక్ష్మణరావు, సుబ్బలక్ష్మి, ఎం.పీ.డీ.వో సాల్మన్ రాజ్, మండల ఇంజనీరింగ్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యసాధనలో ఉత్తమ ఫలితాలు సాధించిన అధికారులకు ప్రసంశలు




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 10 :**జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో 2024-25 సంవత్సరానికి వివిధ సూచికల క్రింద లక్ష్యసాధనలో ఉత్తమ కృషిచేసిన మండలాల యండిఓలను, ఎపిఓలను జిల్లా కలెక్టర్ గురువారం నిర్వహించిన సమావేశంలో అభినందిచారు. అన్ని సూచికల సాధనలో మొదటి స్థానంలో పిఠాపురం, రెండవ స్థానంలో గండేపల్లి, మూడవ స్థానంలో కాకినాడ రూరల్, నాల్గవ స్థానంలో ఏలేశ్వరం మండలం నిలువగా ఆ మండలాల యంపిడిఓలు, ఎపిఓలను కలెక్టర్ మెమెంటోలతో సత్కరించారు. జిల్లాలో 2024-25 సంవత్సరానికి ఉపాధి హామీ పనులద్వారా 78 లక్షల పనిదినాలు కల్పించే లక్ష్యం నిర్ధేశించుకోగా, 75 లక్షలు పనిదినాలు కల్పించి 96 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని, గత ఏడాది కంటే 6 లక్షల పనిదినాలు అదనంగా కల్పిండం ముదావహమన్నారు. ఇదే స్ఫూర్తితే ఈ సంవత్సరం మరింత మెరుగైన లక్ష్యాలను అందుకోవాలని కోరారు. పనిదినాల కల్పనలో ఏలేశ్వరం, గండేపల్లి, కిర్లంపూడి, జగ్గంపేట, యు.కొత్తపల్లి ముందు నిలిచాయని ప్రశంసిస్తూ, తుని, కరప, కోటనందురు, పెదపూడి మండలాలు లక్ష్యసాదనకు మరింత కృషి చేయాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ పథకం సమన్వయంతో 76.52 కోట్ల నిధులతో 146.57 కిమీల సిసి, బిటి రోడ్లు అభివృద్ధి చేయగా, పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీలకు 20.90 కోట్ల నిధులతో 1045 షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. అలాగే 769 ఎకరాల్లో పండ్లతోటల పెంపకం, 27 సంస్థలలో మొక్కలు నాటడం, 76 ఫారం పాండ్స్ నిర్మాణం పనులు నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న మూడు నెలల్లో ఉపాధి పనులు మరింత ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను కోరారు. వేసవిలో పశువుల దాహార్తి తీర్చేందుకు 461 నీటి తొట్టెల నిర్మాణ లక్ష్యం చేపట్టగా ఇప్పటి వరకూ 246 పనులు మంజూరు చేసి 78 పనులు పూర్తి చేసారన్నారు. మిగిలిన నిర్మాణాలను కూడా త్వరితగతిన నిర్వహించి పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో చేపట్టిన 0-6 చిన్నారుల ఆధార్ నమోదు కొరకు ఫోస్టాఫీస్, సిఎస్సి, సచివాలయాలతో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపుల నిర్వహణకు షెడ్యూల్ తెలియజేస్తామని, ఈ ప్రక్రియపై అన్ని ఆవాసాల్లో టాంటాం ద్వారా ప్రజలందరికి తెలియజేయాలని యండిఓలను ఆదేశించారు. యండిఓలు, సిడిపిఓలు సమన్వయంతో చిన్నారుల ఆధార్ నమోదు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డ్వామా పిడి పి. వెంకటలక్ష్మి, ఎండిఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఇంటర్న షిప్

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్
- డాక్టర్ విజయభారతి



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 10:-**చింతపల్లి ప్రభుత్వ కళాశాల 2024 25 విద్యా సంవత్సరం సంబంధించి తృతీయ సంవత్సరం సెమిస్టర్ 6 ఇంటర్ షిప్ వివ వాయిస్ ఈనెల 14 నుండి 16వ తేదీ వరకు జరుగుతుంది

తృతీయ సంవత్సరం విద్యార్థులకు సి.ఎస్.పి రెండు నెలలు లాంగ్ టర్మ్ ఆరు నెలల్లో రికార్డులు తీసుకొని కళాశాల అధ్యాపకులకు విధిగా సమర్పించవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయభారతి తెలియజేశారు రికార్డులు పరిశీలన ఆంధ్ర యూనివర్సిటీ నియమించిన ఇతర కళాశాల అధ్యాపకులు పరిశీలన చేస్తారు రికార్డులు సమర్పించిన ఎడల తృతీయ సంవత్సరం డిస్కనెక్ట్ అవుతారు కావున ఫైనల్ విద్యార్థిని విద్యార్థులు తప్పనిసరిగా మీ యొక్క రికార్డులను సమర్పించవలసిందిగా కోరుచున్నారు సమర్పించుటకు హాజరుకావలెను

# సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలి.



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 10:**ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్‌ను వినియోగించుకోవాలని ఆలమూరు విద్యుత్ శాఖ ఏఈ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు.మండలంలోని జొన్నాడ గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటిస్తూ విద్యుత్ లైన్లను పరిశీలించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాలలో ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకంలో భాగంగా సోలార్ రూఫ్ టాప్స్ ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.గృహ వినియోగదారులు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో విద్యుత్ బిల్లులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే గృహ విద్యుత్ వినియోగంలో అదనపు లోడ్ను క్రమబద్ధీకరించుకోవాలని ఆయన తెలిపారు. గృహ వినియోగానికి సంబంధించి చాలా వరకు మొదట ఒక కిలో వాట్ లోడ్తోనే కనెక్షన్ తీసుకుంటారని,అయితే ఆ తర్వాత ఏసీలు, ఇతరత్రా వాటితో లోడు రెండు,మూడు కిలోవాట్స్కు పెరుగుతుందన్నారు. వినియోగించిన విద్యుత్కు వినియోగదారులు చార్జీలు చెల్లిస్తున్నప్పటికీ ట్రాన్స్ఫార్మర్లై లోడు పెరుగుతుండటం వల్ల కాలిపోవడం, లో ఓల్టేజీ, హైవోల్టేజీ సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అదనపు లోడ్ను క్రమబద్ధీకరించుకుంటే ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంపై పూర్తి స్పష్టత వస్తుందన్నారు. అదనపు లోడు క్రమబద్ధీకరణకు డిపార్టుమెంటుకు చెల్లించాల్సిన రుసుములో 50 శాతం రాయితీతో ఏపీఎస్పీడీసీఎల్ వెబ్సైట్ %ఆఆఆ.ఖజూంజూఎశ్రీ.శీఅ%, సమీపంలోని మీ సేవ, గ్రామ, వార్డు సచివాలయాల్లో చెల్లించవచ్చని తెలిపారు. ఈ అవకాశం ఏప్రియల్ 30 వరకు ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మొదలైన ఫ్లై ఓవర్ పనులు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 10:**మండలంలోని జొన్నాడ గ్రామంలో 216(ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై నిలిచిపోయిన ఫ్లై ఓవర్ పనులను మొదలుపెట్టారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పనులతో అనేక మంది ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించిన సంవత్సరకాలం పాటుగా నిలిచిపోయిన పనులపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఇటీవల కాంట్రాక్టర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం పనులు మొదలుపెట్టడంతో స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రిటైనింగ్ వాల్, గడ్డర్లు సర్వీస్ రోడ్లు వంటివి త్వరలోనే పూర్తి చేస్తామని, ఫ్లై ఓవర్ సిబ్బంది తెలియజేశారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 10:** జగ్గంపేట మండలంలోని నరేంద్రపట్నం, ఇర్రిపాక 11%ఎజ% ఫీడర్ నందు మరమ్మత్తుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని జగ్గంపేట విద్యుత్ శాఖ ఈఈ వీరభద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు ఇర్రిపాక, నరేంద్రపట్నం, మామిడాడ గ్రామాలకు మరియు బోరులకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరు ఈ విషయాన్ని గమనించి డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

# ఏలూరు నగరంలో విద్యుత్ సరఫరాకు నేడు అంతరాయం

ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 9 : ఏలూరుమండలం 33/11 కేవి ఏలూరు సబ్ స్టేషన్ పవర్ పేట సెక్షన్ పరిధి లోని 11 కే వి పోణంగి,వెంకన్న ట్యాంక్ ఫీడర్స్ లలోని చెట్లు కొమ్మలను తొలగిచుటకు, లైన్లకు మరమ్మతు పనులు చేసే నిమిత్తం చేయుటకు శుక్రవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల వేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆపరేషన్ కె.ఎం. అంబేద్కర్ తెలిపారు. పవర్ పేట సెక్షన్ ఏలూరు సబ్ స్టేషన్ పరిధి లో ఉన్న పడమర వీది, వంగాయగూడెం,గొల్లాయగూడెం ,గులాబీ తోట, కొబ్బరితోట,సుబ్రహ్మణ్యం కాలనీ ,గాంధీ కాలనీ, కాన్సర్ హాస్పిటల్, పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని,కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# భీమడోలు మండలంలో ముగిసిన రెండవ రోజు కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం




**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 10:** భీమడోలు, దెందులూరు మండలాల కార్యదర్శుల రెండు రోజులు పాటు నిర్వహించిన సంపద కేంద్రాల నిర్వహణ, అవగాహన సదస్సు గురువారం ముగిసింది. రెండవ రోజు జరిగిన శిక్షణ కార్యక్రమమునకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఎ. సుందరి, పెదవేగి ఈవో పి ఆర్ డి షరీఫ్ తడి పొడి చెత్తలను వేరు చేయుట పై పై గ్రామస్తులకు క్లాప్ మిత్రాలు సూచించాలన్నారు. తడి పొడి చెత్త వేరు చేయడం గ్రామపంచాయితీ లకు ఒక సవాలుగ మారి,ఖర్చుతో కూడుకొని ఉన్నందున, గ్రామపంచాయితీ లలో కావలసినంత పారిశుధ్య సిబ్బంది లేక పోవుట వలన, క్లాప్ మిత్రాలు ఇంటి ఇంటి కి వెళ్ళి నప్పుడు తడి పొడి చెత్తలను గృహస్తుల నుండి వేరు చేసి తీసుకొనుట ద్వార పంచయితిలకు పని బారం మరియు ఖర్చు తగ్గుతుందని, పంచాయితీలు ఆదాయం చేకుర్చుటకు వీలు పడునని కావున ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తను వేరు చేసి తీసుకొనుట,వేరు చేసి వచ్చిన తడి చెత్త నుండి వర్మీ ఎరువు తయారు చేయుట ప్రతి గురువారం తయారు అయిన వర్మీ ఎ రువు పొడి చెత్త నుండి వచ్చిన ఇతర సామగ్రిని అమ్మకం చేసి వచ్చిన సొమ్మును గ్రామ అభివృద్ధి కి వినియోగించుట, సంపద కేంద్రాలకు వద్దకు చేర్చడం వల్ల గ్రామాలకు సంపంద సృష్టించడం జరుగుచున్నదని,ఈ విషయాలను గ్రామ ప్రజలకు తెలియజేసి సంపద కేంద్రాల వద్ద జరుగు పనులు గురించి ప్రజలకు అవగహన కల్పించాలని,ప్రజల సహకారం తోనే గ్రామాలను పరిశుభ్రముగా వుంచగలమని,వారి సహకారం తోనే చేత్త నుండి ఆర్థిక వనరులు చేకూర్చ గలమని గ్రహించాలన్నారు. ఈ విషయములో ప్రజల భాగస్వామ్యం మరియు పారిశుధ్య సిబ్బంది సహాయ సహకారాలు గ్రామపంచాయితీ లకు ఎంతో అవసరంమని వివరించారు.మొక్కలు నాటి,వాటిని సంరక్షించుట,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని నిర్మూలించుట ఈవన్ని గ్రామ పంచాయితిల యందు నిర్వహిస్తేనే పంచాయితీల పరిసరాలు పరిశుభ్రముగా ఉంటాయని,పరిశరాలు పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా వుంటారని క్లాత్ మిత్రాలు అవగాహన చేసుకోవాలన్నారు.రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు టి.ముత్తయ్య,యం. వెంకట్రావు, కె వి ఎల్ తనుజ డి ఆర్ పి సి భూషణం టి ఓ టి లుగా వ్యవహరించారు. భీమడోలు దెందులూరు మండలాల సచివాలయాల సిబ్బంది,క్లాప్ మిత్రాలు, పారిశుధ్య సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

# పెళ్లిరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు భోజనాలు వితరణ....





**ప్రత్తిపాడు, పెన్ పవర్ ఏప్రిల్ 10 :** మండలంలోని ఒమ్మంగి గ్రామానికి చెందిన యువ నాయకుడు మామిడి నరసింహమూర్తి, అనంతలక్ష్మిల పెళ్లి రోజు సందర్భంగా ప్రతి ఏడాది ఏదొక సేవా కార్యక్రమాన్ని చేస్తారు. ఈ ఏడాది కుటుంబ సభ్యులతో కలిసి పలు దేవాలయాల్లో పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ప్రత్తిపాడు శ్రీ పాదాలమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న శ్రీ శారదా వయో వృద్ధాశ్రమంలో వృద్ధులకు, బాటసారులకు మామిడి నరసింహమూర్తి, అనంతలక్ష్మి దంపతుల చేతుల మీదుగా భోజనాలు వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెళ్లి రోజు సందర్భంగా హంగు ఆర్భాటాలకు పోకుండా ఆ డబ్బులతో అయ్యే ఖర్చుతో కొంతమంది నిరుపేదలకైనా పట్టెడు అన్నం పెట్టాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారుడు చిన్నా, కుమార్తె నాగసత్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు భీమడోలు సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 10:** భీమడోలు సెక్షన్ పరిదిలోని 33/11 కెవి పరిధిలోని పూళ్ళ, సూరప్పగూడెం, గుండుగోలను సబ్-స్టేషన్ పరిదిలోని మొక్కలు కటింగ్ మరియు సబ్ స్టేషన్ మరమ్మతులు చేయుటవలన 11 కెవి దుద్దేపూడి, పూళ్ళ , కూరేళ్ల గూడెం,ఎం.ఎం. పురం,ఇండస్ట్రియల్ ఫీడర్లకు నాగహను మాను ఇండస్ట్రియల్, భీమడోలు, గుండుగోలను, సూరప్పగూడెం, పొలాసానిపల్లి ఫీడర్లకు శుక్రవారం ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్ కో అధికారులు తెలిపారు.దుద్దే పూడి, అన్నేవారిగూడెం,కోడూరు పాడు,పూళ్ళ,కూరేళ్ల గూడెం,ఎం.ఎం.పురం,నాగహను మాను ఇండస్ట్రియల్, భీమడోలు,గుండుగోలను, పాతూరు,పొలాసానిపల్లి, సూరప్పగూడెం గ్రామములకు సరఫరా అంతరాయము కలుగును. కనుక వినియోగదారులు సహకరించాలని విద్యుత్ సరఫరా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# భీమిలి మార్కెటింగ్ మాజీ చైర్మన్ ఆత్మహత్య

భౌతికయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే గంట శ్రీనివాస్







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 10:**విశాఖలో టీడీపీ నాయకుడు మాజీ మార్కెటింగ్ చైర్మన్ కోరాడ నాగభూషణం గురువారం ఉదయం ఆత్మహత్య చేసుకున్నారు.

ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. భీమిలి మార్కెటింగ్ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణం ఆరిలోవ హెల్త్ సిటీలోని ఓ ఆస్పత్రిలో రెండు రోజుల క్రితం చేరారు. ఈ రోజు ఉదయం ఆస్పత్రి 4వ అంతస్తు నుంచి దూకి చనిపోయినట్లు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# కడుతులలో పిడుగుపాటుకు గురై దగ్ధమైన కొబ్బరిచెట్టు

- తప్పిన పెనుప్రమాదం, ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు
- కడుతులలో తమ సిబ్బందిని పంపిస్తామన్న మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణమూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 10.**మండలంలో గల పనసపుట్టు పంచాయితి, కడుతుల గ్రామంలో గురువారం సాయంత్రం పిడుగుపడి ఓ కొబ్బరిచెట్టు దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన గెమ్మెలి సుభాష్ అను వారి ఇంటి సమీపంలో ఓ కొబ్బరిచెట్టు మీద పిడుగు పడ్డాయి. ఈ విషయమై కుటుంబీకులను వివరణ కోరగా.. పిడుగు పడిన సమయంలో కుటుంబీకులు భయాందోళనకు గురయ్యామని, ఇంటి లోపల అందరు ఉండటంతో ఎవరికి ఏమి కాలేదని వివరణ ఇచ్చారు. చెట్టు పిడుగుపాటుకు గురైన తర్వాత సుమారు ఒక గంట సేపు పెద్ద మంటలతో భగభగ మండుచూ అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దీన్ని చూసిన గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇంటి సమీపంలో పిడుగు పడినప్పటికీ స్లాబ్ ఇల్లు కావటంతో ఎవరికి ఏమి కాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై ఫోను ద్వారా మండల అభివృద్ధి అధికారి సూర్యనారాయణ మూర్తికు సమాచారం ఇవ్వగా తమ సిబ్బందిని శుక్రవారం కడుతులలో పంపిస్తామని తెలిపారు.

# ప్రైవేటు కు దీటుగా...

- ప్రభుత్వ పాఠశాల...
- సంగం బడి లో... గ్రాడ్యుయేషన్ డే వేడుకలు.




**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 10 :**
సాధారణ ప్రైవేటు పాఠశాలలు తమ విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తారు. పట్టభద్రుల దినోత్సవాలు నిర్వహించి అట్టహాసంగా కార్యక్రమాలు చేస్తారు. వీరికి ధీటుగా మండపేట సంఘం కాలని ఎంపిపి ప్రాథమిక పాఠశాల లో పలు కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పేరు కు ప్రభుత్వ పాఠశాల కానీ ఇక్కడ విద్య భోధన నుండి అన్ని ప్రైవేటు పాఠశాల కు పోటీగా వుంటాయి. ప్రతి ఏడాది ప్రతి పండుగ వేడుకలు నిర్వహించడం విశేషం. ఇక్కడి ఉపాధ్యాయులు నిబద్ధత దీనికి కారణం. ఈ నేపథ్యం లో పాఠశాల లో పట్టభద్రుల దినోత్సవాలు వైభవం గా నిర్వహించారు. గ్రాడ్యూట్ డ్రెస్ ల్లో తమ చిన్నారులను చూసి తల్లిదండ్రులు ఉప్పొంగి పోయారు.
సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యంబ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు గురువారం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి నాయుడు రామచంద్రరావు విద్యార్థులు కు గ్రాడ్యుయేషన్ డే సర్టిఫికెట్స్ అందజేసారు. ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో సి ఆర్ పి నారాయణరావు, ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్, విద్యార్థులు తల్లి దండ్రుల పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షశిబిరం మరియు వ్యాన్ ను ప్రారంభించిన యమ్ యల్ ఏ






**బుట్టాయిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:10:**ఆత్మ బంధువులం సేవా సంఘం తాడేపల్లిగూడెం, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా శిబిరం మరియు వ్యాన్ ను ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు
ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించినటువంటి ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం మరియు వ్యాన్ ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు,మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు, ఇల్లందులో మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య గారు, ట్రై కార్ చైర్మన్ బోరగం శ్రీనువాస్ ప్రారంభించారు,
శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ ముందుగా ఆత్మ బంధువు సేవా సంఘం వారికి, గ్రీస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారికి మన ఏజెన్సీ ప్రాంతంలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్యాన్సర్ అనేది భయంకరమైన జబ్బు అనే అపోహలో ఉన్నారు, అది వాస్తవం కాదు, దానికి సంబంధించి అనేకమైన మందులు ఉన్నాయి, వాటికన్నా ముందు మనం మన అలవాట్లు పెద్దలురాంబాబు గారుచెప్పినట్టువంట గదిలోకూడా ఎగ్జాస్ట్ ఫ్యాన్ పెట్టుకోవడం,పొగాకుకు,సి రెట్లకు మద్యపానానికిలి దూరంగా ఉండడం వల్ల క్యాన్సర్ అనే మహమ్మారి నుంచి బయటపడవచ్చు అలాగే మా తరఫున గవర్నమెంట్ తరఫున పూర్తి సాకారం ఉంటుంది అని తెలియజేశారు,
ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ,కార్యదర్శి రవి, సంయుక్త కార్యదర్శి పాదం కృష్ణ,పిఓ రామ్ నాయక్,కళాశాల ప్రిన్సిపల్ కుసుమ,తదితరులు పాల్గొన్నారు.

## యమ్ పి పుట్టా మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:10:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి పట్టణం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం లో మాజీ ఏ యమ్ సి చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు చీదరాల మధు బాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, మరియు యన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదిత్యలో ప్రపంచ హోమియోపతి దినోత్సవం




**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 10 :**స్థానిక సాంబమూర్తి నగర్ లో గల ఆదిత్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఏప్రిల్ 10వ తేదీ ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో శ్రీ సూర్య చంద్ర హోమియోపతి,దంత వైద్యశాల నుంచి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సూర్యకిరణ్ సలాది ముఖ్యఅతిథిగా విచ్చేసారని కళాశాల ప్రిన్సిపల్ కే కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ. వి.ఎల్ నాయుడు మాట్లాడుతూ హోమియోపతి అనేది ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యంలో ఉన్న ఒక వైద్య విధానం. హోమియోపతి యొక్క ప్రాముఖ్యతను వివరించడం, విశేష ప్రచారము కల్పించడం కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే.కరుణ మాట్లాడుతూ హోమియోపతి అనేది శరీరం స్వయంగా స్వస్థత పొందగలదని విశ్వసించే వైద్య విధానం. దీర్ఘకాలిక సమస్యలను కూడా నయం చేయగలిగే చికిత్స విధానం హోమియోపతి అని అన్నారు. అంతేకాకుండా హోమియోపతి మందులు వాడినా దుష్ప్రభావాలు వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని ఆమె అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ సూర్య కిరణ్ సలాది మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవం జరుపుకుంటామని, అదే రోజున హోమియోపతిని కనుగొన్న జర్మన్ వైద్యుడు క్రిస్టియన్ ఫెడరిక్ సామ్యూల్ హనియన్ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. అల్లోపతి, నేచురోపతి వంటి పలు వైద్య విధానాలలాగ, హోమియోపతి ప్రాచుర్యం పొందిందని, దానికి ముఖ్య కారణం దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం కలగటం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఎమ్. శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ ఎన్. సత్యవతి,విద్యార్థినులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు







**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 10:**మండలం లొల్ల గ్రామంలో రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురు వారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంబించారు . అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ధాన్యం రైతుల వద్ద సకాలంలో కొనుగోలు చేసి వెంటనే చెల్లింపులు జరిగేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) నీటి డిస్ట్రిబ్యూటర్ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు ,తహసీల్దార్ టి.ఆర్. రాజేశ్వర రావు . ఆర్ ఐ భాను , అగ్రికల్చర్ ఏవో భార్గవ్ మహేష్ , టెక్నికల్ అసిస్టెంట్ శ్రీ అప్పల రాజు, రెవెన్యూ సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## యర్రగుంటపల్లిలో రబీ పంట ధాన్యం కొనుగోలు కేంద్రం





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:10:**ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం ఆఫీస్ వద్ద
చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్, ఏలూరు పార్లమెంటు సభ్యులు గౌరవనీయులు పుట్ట మహేష్ కుమార్ వారి ఆదేశాల మేరకు
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి శ్రీమతి తాళ్లూరి రాధారాణి ఆధ్వర్యంలో రబీ పంట ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించబడింది
ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వడ్లమాని వెంకటేశ్వర్ రెడ్డి, వై.వి సత్యనారాయణ యన్ యల్ వై యఫ్ సోషల్ మీడియా పైడిమర్ల రవిచంద్ర రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర్ జయంతి కార్యక్రమం




**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 10 :**మహావీర్ జయంతి సందర్భంగా గురువారం జైన్ బ్యాంకర్స్,మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జైన్ దేవాలయం నందు నిర్వహించిన మహావీర్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు వనమాడి కొండబాబు పాల్గొని మహావీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ జైన మతస్థుల ఆరాధ్య దైవం అహింస, సత్యం తదితర పంచ సూత్రాలను ప్రబోధించిన ధర్మ ప్రచార కర్త మహావీర్ ని, మానవాళికి శాంతి, అహింసలతో కూడిన గొప్ప సందేశాన్ని అందించిన మహావీరుని స్ఫూర్తిగా మనందరం శాంతియుత సమాజ స్థాపనకు కృషి చేయాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో భవర్ లాల్ జైన్, అమన్ జైన్, విక్రమ్ జైన్, తిలోక్ చంద్ జైన్,అంబాలాల్, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలోఏలూరు యమ్ పి పుట్ట మహేష్ కుమార్ జన్మదిన వేడుకలు



**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:10:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ములగలంపాడు సత్య శ్రీ కళ్యాణ మండపం లో ఏలూరు పార్లమెంటరీ సభ్యులు. డైనమిక్ లీడర్ బీసీ ముద్దుబిడ్డ పుట్ట మహేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నాయి బ్రాహ్మణ సోదరులు నియోజకవర్గస్థాయిలో అందరూ కలిసి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది,కార్యక్రమంలో జిల్లా నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు అలాగే జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు పెద్దలు జిల్లా పార్లమెంట్ సెక్రటరీ గౌరవనీయులు కొప్పాక వీర వెంకట సత్యనారాయణ చింతలపూడి నియోజకవర్గ సాధికార కమిటీ అధ్యక్షులు నందిగం వెంకట సుబ్బారావు, ద్వారకాతిరుమల మండలం సభ్యులు బొండాడ సత్తిబాబు కామవరపుకోట మండలం సభ్యులు చోడే నాగరాజు డైరెక్టర్ నందిగం మల్లికార్జున రావు ఆచంట శ్రీనివాస్ మరియు నాయి బ్రాహ్మణ సోదరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ ధర పెంపుపై కాకినాడలో సీపీఐ నిరసన




**కాకినాడ,పెన్ పవర్ ఏప్రిల్10 :** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్,ఇంటి పన్ను, కరెంట్ బిల్లు తోపాటు వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచడాన్ని నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కాకినాడ జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం స్థానిక మదర్ తెరిసా సెంటర్ వద్ద గంటపాటు నిరసన నిర్వహించారు. అంతకుముందు కొత్తకాకినాడ నుండి ప్రారంభమైన ప్రదర్శన రామాలయం, డైరీ ఫారం రోడ్, ఏల్చూరి పాపారావు ఇల్లు మీదుగా మదర్ థెరిసా బొమ్మ వద్దకు చేరుకుని అక్కడ గంట సేపు నిరసన తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ అటు మోడీ, ఇటు కూటమి ప్రభుత్వాల దెబ్బకు ప్రజల జీవన విధానం కుదేలైందని ఆయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉచిత గ్యాస్ అనే పేరుతో ఆర్భాట ప్రచారాలు నిర్వహించి ఎన్నికల్లో నెగ్గిన తర్వాత శ్రీరామనవమి సందర్భంగా వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచి ప్రజలపై అధిక బారాలు మోపుతారా అని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఈ 10 నెలల కాలంలో విద్యుత్ చార్జీలు, మందుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు ఆస్తి పన్ను పెంపు, నిత్యవసర వస్తువుల ధరల పెంపు విపరీతంగా పెంచారని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న చంద్రబాబు నాయుడు బాదుడే బాధడంటూ ఆందోళనకు దిగారని ఆయన విమర్శించారు. పాలకుల విధానాలు కు వ్యతిరేకంగా ప్రజలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు సిపిఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి కే.బోడకొండ, తోకల ప్రసాదులు మాట్లాడుతూ గ్యాస్ బండ పెంపుతో పాటు పట్టణాల్లో పెంచిన ఆస్తి పన్నులతో ప్రజల సతమతం అవుతున్నారని, ఆస్తు విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్,డీజిల్ ధరలు తగ్గుతున్న ఇక్కడ మాత్రం అధిక ధరలు పెంచడం సిగ్గుచేటు అని వారు విమర్శించారు. వెంటనే ఎక్సైజ్ సుంకం రద్దు చేయాలని వారు కోరారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించకపోతే ప్రజల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్
ఏ భవాని, సిపిఐ నాయకులు పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, టి.అన్నవరం, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేంద్ర, ఏఐటీయూసీ నాయకులు రామయ్య, అనిల్, మహిళా సమైక్య నాయకురాలు కుమారి, గంగా, అప్పయ్యమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు సమన్వయం తో కృషి చేద్దాం

**ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం**



**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 10 :**కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,సమన్వయం తో కృషి చేసి ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కు కృషి చేద్దామని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖరం పిలుపు నిచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి, న్యాయపరమైన హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో ఎమ్మెల్సీ రాజశేఖరం కు అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. హెచ్ ఎం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సి హెచ్ రవి , కోశాది కారి సి వి వి సత్య నారాయణ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్మారావు,పి పుల్లయ్య ,అసోసియేషన్ నాయకులు తోటకూర సాయి రామకృష్ణ, వై శ్రీనివాస్,సాయి మోహన్,రాధాకృష్ణ,శేఖర్ తదితర నాయకుల ఆధ్వర్యం లో గజ మాల తో ఘనంగా సత్కరించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొనగా,జిల్లా నలుమూలల నుండి ప్రధానోపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వాసుపత్రిని తీర్చిదిద్దాలి





## ఎమ్మెల్యే బొలిశెట్టి సూచన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 10:**ప్రైవేట్ హాస్పటల్ కు దీటుగా ప్రభుత్వాసుపత్రిని తీర్చిదిద్దాలని స్థానిక ఎమ్మెల్యే బొల్లి శెట్టి శ్రీనివాస్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ తాతారావును ఆదేశించారు. రోగులు పట్ల వైద్యులు గౌరవంగా మెలగాలని కోరారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆపరేషన్ థియేటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన టేబుల్స్ ను పరిశీలించి, డిజిటల్ ఎక్స్ రే యూనిట్లో రెండు ఫిజి క్యాట్రేజ్ లను ప్రారంభించారు. పోస్టుమార్టం షెడ్ లో సదుపాయాలను, డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏ వి ఆర్ ఎస్ తాతారావు ఆసుపత్రిలో సౌకర్యాలను ఎమ్మెల్యే కి చూపించారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ఏరియా ఆసుపత్రిలో సేవలందించాలని డాక్టర్లకు సూచించారు. జిల్లాలో ప్రథమ స్థానంలో తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి ఉండేలా కృషి చేయాలన్నారు. అవినీతిని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. దాతల సహకారంతో మరిన్ని సౌకర్యాలు అందిస్తామని, రోగులకు అందిస్తున్న మందులు సక్రమంగా పనిచేస్తున్నా యా ,లేదో రోగుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని డాక్టర్లకు సూచించారు .రాష్ట్ర ప్రభుత్వం కొన్ని వేల కోట్లతో ఉచితంగా మందులను అందిస్తోందని, వాటి నాణ్యత ప్రమాణాలపై పరిశీలన చేయాలన్నారు. అవసరమైతే బయట నుండి నాణ్యమైన మందులు తెప్పించి రోగులకు అందించాలన్నారు. ఏరియా ఆసుపత్రిలో సేవల పట్ల ప్రజల్లో ,రోగుల్లో చులకన భావం ఉండకుండా చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి అవసరమైన టెక్నీషియన్లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న మందులతో రోగాలు తగ్గడం లేదనే వాదనపై చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని తెలిపారన్నారు . ప్రసూతి వార్డులో మరో రెండు ఏసీలు ఏర్పాటు చేసి రోగులకు సౌకర్యం కల్పించాలన్నారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని కాంట్రాక్టు ఉద్యోగులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. పిఎఫ్ ఐదు సంవత్సరాలుగా కట్టడం లేదన్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ కాంట్రాక్టర్ను పిలిపించి మాట్లాడాలని, ఆసుపత్రి సూపరిండెంట్ తాతారావును ఆదేశించారు.

# ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన రాజపూడి పి.హెచ్.సి డిడిఓ డాక్టర్ పూజ



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 10**: జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం( పి హెచ్ సి) డిడిఓగా డాక్టర్ ఎన్.పూజ బాధ్యతలు స్వీకరించారు. రాజపూడి పీహెచ్సీకి డిడిఓ గా పనిచేసిన డాక్టర్ శ్రీరామ్ కాకినాడ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన డిడిఓ డాక్టర్ పూజ గురువారం జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ పూజను కోరారు. ఆమె వెంట ఎం పి హెచ్ ఈ ఓ ఉమామహేశ్వరరావు, పీహెచ్ ఎన్ లక్ష్మీకాంతం, హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధి హామీ సిబ్బంది సమస్యలపై నిరసన ర్యాలీ



**వై రామవరం,పెన్ పవర్, ఏప్రిల్ 10**: గత కొన్ని సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలపై పాడేరులో నేడు నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఏపీవో సాయిబాబా తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి హామీ సిబ్బందికి జీతాలు పెంపుదల, గ్రాట్యూటీ,ప్రమోషన్లు, హెల్త్ కార్డులు ఇచ్చే విషయాలలో ప్రభుత్వాలు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కొరకు నేడు పాడేరు నందు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం( సేవం) ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. ర్యాలీ అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం జిల్లా కలెక్టర్కు సమర్పించడం జరుగుతుందన్నారు. ముందస్తు సమాచారం నిమిత్తం ఎంపీడీవో కే.బాపన్న దొరకు మండల సిబ్బంది వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ %=వప్ష్టుతీస్త్రముఎశ్రీవ% ఎఫ్ఎలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# అడ్డతీగల ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ప్రతినెల గర్భధారణ పరీక్షలు...





**అడ్డతీగల,పెన్ పవర్ , ఏప్రిల్10:** ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్(పి.యం. ఎస్.యం.ఎ) లో భాగంగా అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రం హాస్పిటల్ నందు డాక్టర్ యర్ర. వెంకట రమణారావు గైనకాలజిస్ట్ (పి.యం.ఎస్ యం.ఎ) గర్భిణీ లకు, యాంటీ నెటల్ చెకప్ చేసి, స్కానింగ్ కూడా, చేయడం జరిగింది.

ఈ కార్యక్రమం లో గర్భిణీ స్త్రీలు అందరు ప్రతి నెల 9.10వ తేదీలలో జరుగు ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి అని హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పండా. సతీష్ కోరారు. ఈ కార్యక్రమం లొ భాగంగా వచ్చిన పేషెంట్స్ కి 63 మందికి గర్భధారణ పరీక్షలు, ల్యాబ్ టెస్టులు చేయడం జరిగింది. గ్రామాలలో నివసిస్తున్న ఆశ వర్కర్లు, అంగన్వాడీ లు, ఎవరైనా తెలిసిన వారికీ మనవంతు బాధ్యతగా తెలియజేసేబాధ్యత మన అందరికి ఉందని గమనించాలని మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లొ భాగంగా హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు గర్భిణీలలో వచ్చే సమస్యలు మరియు గర్భిణీ స్త్రీలు పాటించవలసిన జాగ్రత్తలు గురించి అవగాహనా కల్పించి, పౌష్టిక ఆహారం గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ స్టాఫ్ వరలక్ష్మి, వేణు, జానకి, ఊహ, కళ్యాణ్ ల్యాబ్, నాగమణి, దేవుడు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీ లకు తీసుకో వలసిన జాగ్రత్త లు పాటించవలసిన జాగ్రత్త లు డాక్టర్ రమణారావు గైనకాలజిస్ట్ ఈ విధంగా తెలియజేశారు.గర్భిణీ అని తెలిసిన తరువాత అంగన్వాడీ కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించు కోవాలి. రక్త హీనత లేకుండా ప్రతినెలా ల్యాబ్ లో బ్లడ్ శాతం ఎంత ఉందో పరీక్షచేయించుకోవాలి.

బీపీ, కాళ్లు వాపులు ఎలావుందీ అనేది ప్రతి నెల డాక్టర్ పర్యవేక్షణలో పరీక్షలు చేయించు కోవాలి.

అంగన్వాడీ పుస్తకం లో ఇచ్చిన ప్రసవ సమయం తారీకును కచ్చితంగా పాటించ వలెను.

లేనిచో కాన్పు కష్టం అవుతుంది అని డాక్టర్ తెలియ జేశారు.

ఉమ్మనీరు పోయినచో,మరియు నడుము నొప్పి, పొత్తి కడుపులో నొప్పి, రక్త స్రావం ఎప్పుడు అయినా కనిపించినచో హాస్పిటల్ కి వెళ్లి చూపించు కోవాలని

ఇంతకు ముందు ఆపరేషన్ అయినా కేసు, అంగన్వాడీ లో ఇచ్చిన తారీకు కన్నా 15రోజులు ముందుగా వెళ్లి, గైనాకాలజిస్టి వద్దకు వెళ్లి చూపించుకోవాలని సూచించారు.

# విద్యుత్ ఉపకేంద్రం నూతన సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, ఏప్రిల్ 10:** గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో రూ.3.29 కోట్లతో 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నూతన సబ్ స్టేషన్ కు గురువారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావు తన తండ్రి పోతుల వీర్రాజు జ్ఞాపకార్థం ఈ సబ్ స్టేషన్ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని 40 సెంట్లు ప్రభుత్వానికి అందించారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గండేపల్లి మండలంలో మొత్తం ఏడు సబ్ స్టేషన్ లు ఉండగా తెలుగుదేశం ప్రభుత్వం ఆరు నిర్మించిందన్నారు. దీనివల్ల సింగరంపాలెం, రామయ్యపాలెం, ఎన్ టి రాజా పురం గ్రామాలకు చెందిన దాదాపు మూడు ఫీడర్ల లో ఉన్న 400 బోర్లకు సమృద్ధిగా కరెంటు అందుతుందన్నారు. ఇళ్లకు లో వోల్టేజ్ సమస్య తీరుతుందన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు సోలార్ విద్యుత్తు ఉపయోగించుకోవాలని దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో కూడిన సోలార్ విద్యుత్ కలెక్షన్లు ప్రతి ఇంటికి అందిస్తుందని ఎస్సీలకు పూర్తి ఉచితంగాను, బీసీలకు 80%, ఓసీలకు 50 శాతం సబ్సిడీ ద్వారాను ఈ సోలార్ విద్యుత్తును అందించేందుకు చర్యలు తీసుకుంటుందని బ్యాంకు రుణం ద్వారా సోలార్ విద్యుత్తు ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కోర్పు సాయి తేజ, అడబాల భాస్కర రావు, కొత్త కొండబాబు, కుంచె రాజా, కందుల చిట్టిబాబు, ఎంపీపీ చలగల్ల దొరబాబు, అవసరాల సుబ్రహ్మణ్యం, బొల్లంరెడ్డి రామకృష్ణ, పాలకుర్తి ఆదినారాయణ, యర్రంశెట్టి బాబ్జి విద్యుత్ ఎస్ ఈ గొర్ల ప్రసాద్, ఈఈ జగ్గంపేట బలభద్రపు వీరభద్రరావు, డి ఈ ఈ కే మలాకి, డి ఈ ఈ కన్స్ట్రక్షన్ జ్యోతి, ఏఈ గండేపల్లి కిరణ్ కుమార్, ఏఈ కన్స్ట్రక్షన్ మోహన్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇటుక బట్టీ లో ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 10:**

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన సీతానగరం మండల పరిధిలోని రఘుదేవపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది, మండలంలోని రఘుదేవపురం రవీంద్ర కాలనీవద్ద గలఇటుక బట్టిలో మట్టి తొక్కుతూ ఉండగా సిద్దావెంకటేశ్వరరావు45 వయస్సు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగబడడంతో మృతి చెందాడు , దీనిపై భార్య ఫిర్యాదు పై ఎస్సై డి. రామ్ కూమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు,

# సమాజ హితమే సాహిత్య లక్ష్యమై ఉండాలి .

**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 10 :**సమాజ హితమే సాహిత్య లక్ష్యం కావాలని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ పేర్కొన్నారు. మండపేట మండలం ద్వారపూడిలో అభ్యుదయ రచయితల సంఘం 90 వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు .

ఈ కార్యక్రమానికి అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్ అధ్యక్షత వహించారు .

ఈ సందర్భంగా స్వామి ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు చరవాణి మాయలో పుస్తకాలలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని వదిలన్నారు. కొంతమంది మాయాజాలపు మొబైల్ ఫోన్ టచ్ స్క్రీన్ పై కాలాన్ని గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. గ్రంథాలయాలలో ఉండే పుస్తకాలలో ఉన్న విలువైన జ్ఞానం కోసం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయ పునర్వికాస వైభవం కోసం అభ్యుదయ రచయితల సంఘం భాగస్వామ్యంతో ఏప్రిల్ 27 ఆదివారం ఉదయం విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం లో గ్రంథాలయ పునర్వికాస సదస్సును ఏర్పాటు



చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాహిత్య అభిమానులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా వర్గ సభ్యులు ప్రముఖ కవులు బండారు రాము, తూలూరి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కుయ్యేరులో పల్లెకు పోదాం కార్యక్రమం



**కాజులూరు,పెన్ పవర్,ఏప్రిల్ 10:** మండల పరిధిలోని కుయ్యేరు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ అధ్యక్షతన గురువారం గావ్ చలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ పిలుపుమేరకు పార్టీ మండల అధ్యక్షులు శివాజీ పల్లెకు పోదాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండలంలోని 26 గ్రామాలకు సంబంధించి ఆయన కార్యకర్తలను నియమించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కార్యకర్తలు గ్రామ గ్రామానికి వెళ్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం, మోడీ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీయాలని సూచించారు.ఎనిమిది గంటల పాటు ప్రతి కార్యకర్త ఆయా గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ ప్రజలకు అవసరమవు ఇంటికి కుళాయి, ఉచిత గ్యాస్, రేషన్,ఇల్లు మంజూరు, కిసాన్ రైతు పథకాలు ఏ విధంగా ప్రజలకు చేరుతున్నాయో స్వీకరించా లంటూ ఆయన ఆదేశించారు. ఇంకా ప్రజలకు అవసరమగు విషయాలను పూర్తిగా గ్రామాల్లో తెలుసుకొని ప్రతి కార్యకర్త పార్టీకి నివేదిక ఇవ్వాలన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శివాజీ, కార్యకర్తలు కుయ్యేరు గ్రామంలో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజల నుండి నేరుగా అనేక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కొప్పన లక్ష్మి,జిల్లా ఉపాధ్యక్షు రాలు తలాటం అమ్మాజీ,రొక్కాల సత్తి బాబు,పోలిశెట్టి శ్రీనివాస్,నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ,జె.శ్రీనివాసరావు, ఎస్సీ మోర్చ ఇన్ చార్జి పినిపే సతీష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడు సీడ్స్ వారి విన్నర్ మొక్కజొన్న విత్తనాలు వాడండి మీ జీవితంలో విన్నర్ గ నిలబడండి

**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:10:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ ముక్కంపాడు గ్రామం లో నూజివీడు సీడ్స్ వారు రైతు అవగాహనా మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ మీటింగ్ కి ముఖ్య అతిధిగా కంపిని ప్రతినిధి "టి యమ్"యు శ్రీనివాస్ మాట్లాడుతూ నూజివీడు కంపిణీ నూజివీడు సీడ్స్ వారి విన్నర్ యన్ యమ్ హెచ్ 8352 అనే విత్తనాలు వాడండి మీ







ఇంట సిరులు పండించండి, నూజివీడు కంపిని వారి విన్నర్ అనే వెరైటీకి ఎరుపు రంగు కలిగినటువండి కండె కాబట్టి రెస్ట్ తెగులు అనేదే ఉండదు, సుంకు రెల్లెల్లలు ఎక్కువగా ఉండటం వల్ల కండె చివరివరకు గింజ పోసుకునే అవకాశం ఉంటుంది,అని అన్నారు, విన్నర్ మొక్కజొన్న విత్తనం కండె విరిచే వరకు చేను పచ్చగా ఉండటం,ఒక ఎకరాకు నలభై ఐదు నుంచి నలభై ఎనిమిది క్వింటల వరకు పండుతుందని రైతులు చెప్పడం విశేషం,నూజివీడు సీడ్స్ వారి విన్నర్ విత్తనాలు వాడండి అధిక దిగుబడి పొందండి ఈ కార్యక్రమం లో ప్రగడవరం, ముక్కంపాడు గ్రామం నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పాపం.. గంగరాజు... ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

**అనంతపురం, ఏప్రిల్ 10, పెన్ పవర్:** శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం%ౌ% ద్యుయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి




ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ రెండు పార్టీల్లోనూ ప్రచారం



**తిరుపతి, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.

రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా సరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే%ౌ% మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

## ఒంటిమిట్ట రాముడి కళ్యాణానికి అంతా సిద్ధం

**కడప, ఏప్రిల్ 10, పెన్ పవర్:** కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరాముడి కల్యాణోత్సవానికి తరలివచ్చే భక్తులకోసం లడ్డూలు సిద్ధం చేస్తోంది తిరుమల తిరుపతి దేవస్థానం. ఏప్రిల్ 6న ప్రారంభమైన శ్రీకోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. రామచంద్రుడి కల్యాణాన్ని చూసి తరించేందుకు భారీగా భక్తులు తరలివస్తారు. ఈ కల్యాణోత్సవంలో పాల్గొనే భక్తులకు తిరుమల లడ్డూ ప్రసాదం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది టీటీడీ. ఈ మేరకు తిరుమలలోని శ్రీవారి సేవాసదన్-2లో ఏప్రిల్ 09 బుధవారం రోజు శ్రీవారి సేవకుల సాయంతో లడ్డూలను ప్యాకింగ్ చేయించింది. డిప్యూటీ ఈవో శివప్రసాద్, %ూజుూ% బాలరాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది తిరుమలేశుడి సేవకులు 70 వేల లడ్డూలు ప్యాకింగ్ చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన బుధవారం కోదండరాముడు నవనీత కృష్ణాలంకారంలో ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చారు. ఉదయం 7:30కు మొదలైన స్వామివారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. భక్త జన బృందాల చెక్క భజనలు, కోలాటాలతో మధ్య భక్తుల కీర్తనలు అందుకుంటూ స్వామివారు ముందుకు సాగారు. అడుగడుగునా కర్పూర నీరాజనాలు సమర్పించి భక్తులు కోదండరాముడి కృపకు పాత్రులయ్యారు. కృష్ణుడి అలంకారంలో ఉన్నందున రామచంద్రుడు వెన్న కుండతో భక్తులకు దర్శనమిచ్చారు.ఏటా నవమి రోజు మధ్యాహ్నం నిర్వహించే కల్యాణం తాను చూడలేకపోతున్నానని బాధపడిన చంద్రుడికి శ్రీరాముడు మాటిచ్చాడని.. అందుకే ఒంటిమిట్టలో పున్నమి కాంతుల్లో కల్యాణం జరుగుతుందని కథనం.చంద్రవంశానికి చెందిన విజయనగరరాజులు తమ కులదైవానికి తృప్తికలిగేలా రాత్రిపేట కల్యాణం జరిపించే ఆచారాన్ని అనుసరిస్తున్నారని మరో కథనం. కారణాలు ఏమైనా కానీ ఇతర వైష్ణవ ఆలయాలకు భిన్నంగా ఒంటిమిట్టలో సీతారముల కల్యాణ వేడుక పున్నమి కాంతుల్లో జరగడం ప్రత్యేకం. సీతారామలక్ష్మణులు వనవాసానికి వెళ్లే దారిలో జాంబవంతుడు ఎదురయ్యాడు. అప్పటికి ఇంకా హనుమంతుడిని కలవలేదు రాముడు. మార్గ మధ్యలో ఓ కొండపై ఆశ్రమం నిర్మించి రామతారక మంత్రాన్ని జపిస్తూ తపస్సు ఆచిరిస్తూ కనిపించాడు జాంబవంతుడు. ఆ ఎదురుగా ఉన్న మరో గుట్టపై నుంచి కనిపించి వరాలు ప్రసాదించాడు శ్రీరాముడు. అప్పుడు రామభక్తితో సీతారామలక్ష్మణ మూర్తులను ఒకే శిలపై మలిచి ఇక్కడ ప్రతిష్టించాడు జాంబవంతుడు. ఎందుకే ఈ ప్రాంతాన్ని ఏకశిలా నగరం అని కూడా పిలుస్తారు. అందుకే ప్రతి రామాలయంలో ఉండే ఆంజనేయుడు ఇక్కడ కనిపించడు. ఈ క్షేత్రంలోనే పోతన భాగవతాన్ని అనువదించాడని చెబుతారు.ఇంకో కథనం ప్రకారం ఒంటిమిట్ట 1340లో అరణ్య ప్రాంతంగా ఉండేది. అక్కడ కేవలం మృకుండ మహర్షి ఆశ్రమం మాత్రమే ఉండేది. అక్కడికి వచ్చిన రాజా కంపరాయులుకు బోయ నాయకులైన ఒంటడు%-%మిట్టడు ఇద్దరూ అక్కడున్న రామతీర్థంలో నీటిని ఇచ్చి దాహం తీర్చారు. ఆ తర్వాత ఉపచారాలు చేశారు. అప్పటికే శిథిలమైన ఆ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అలా వారి కోరిక మేరకు రాజా కంపరాయలు ఆలయ అభివృద్ధితో పాటూ చెరువు నిర్మాణం కూడా తలపెట్టారు. ఆ బాధ్యతను ఒంటడు, మిట్టడుకి అప్పగించారు. వారిద్వారా అభివృద్ధి చెందిన ప్రాంతం కావడంతో ఒంటిమిట్ట అనే పేరొచ్చిందని కూడా చెబుతారు.

## కొత్త డీజీపీ ఎవరు...

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాటి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

## ఇంటర్ లో ఎంబైపీసీ...

**విజయవాడ, ఏప్రిల్ 10, పెన్ పవర్:** టెన్త్ పూర్తిచేసుకొని ఇంటర్మీడియట్ లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఇంటర్ లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి కోర్సులు ఇప్పటి వరకు ఏపీలో అందుబాటులో ఉన్నాయి. కానీ, ఈ విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది.పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థుల్లో సైన్స్, మెడిసిన్ పై ఆసక్తి ఉన్నవాళ్లు బైపీసీ గ్రూపును, గణితం, ఇంజనీరింగ్ విద్యపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంపీసీ గ్రూపును ఎంచుకుంటుంటారు. మ్యాథ్స్, బయాలజీ కలిపి చదవాలనుకుంటే అందుకు సంబంధించిన గ్రూపు ఎక్కువగా కాలేజీల్లో అందుబాటులో ఉండేది కాదు. దీంతో విద్యార్థులు ఎక్కువగా బైసీపీ, ఎంపీసీ గ్రూపుల్లోనే చేరుతూ ఇంటర్ తరువాత ఆ గ్రూపులకు సంబంధించిన విభాగాల్లోకి వెళ్తుంటారు. కానీ, సైన్స్ తోపాటు మ్యాథ్స్ పై ఆసక్తి ఉన్నవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏపీలో కొత్తగా ఎంబైసీపీ గ్రూపును అందుబాటులోకి తెచ్చింది.ప్రస్తుతం ఎంపీసీ చదివితే.. ఇంటర్ తర్వాత దానికి తగ్గట్టుగా ఇంజినీరింగ్ వంటి కెరీర్ అవకాశాలే ఎంచుకునే వీలుంది. బైపీసీ చదివితే వైద్యం, ఫార్మసీ వంటి రంగాలవైపు వెళ్లవచ్చు. ఎంబైపీసీ చదివితే విద్యార్థులు గణితం, జీవశాస్త్రం రెండింటిలోనూ పట్టు పెంచుకుంటే ఇంటర్ తరువాత వారికి నచ్చిన విధంగా కెరీర్ ను మల్చుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెబుతున్నారు.ఎంబైపీసీ (మ్యాథ్స్, బయాలజీ, ఫిజిక్స్, కెమెస్ట్రీ) గ్రూపును ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు వర్తింపజేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. విద్యార్థులకు ఇంటర్ తరువాత వారికి నచ్చి విధంగా కెరీర్ అవకాశాలను మెరుగుపర్చేందుకు ఎంబైపీసీ గ్రూపు ఆప్షన్ ను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఏపీ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృతికా శుక్లా తెలిపారు. ఇంటర్ లో ఎంబైపీసీ గ్రూపు తీసుకోవటం ద్వారా జేఈఈ లేదా నీట్ లలో ఏదో ఒకటి.. లేదంటే రెండూ రాయొచ్చునని.. తద్వారా విద్యార్థులు ఇంటర్ తరువాత వారికి ఆసక్తికి తగ్గట్టుగా కెరీర్ మలచుకోవచ్చునని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.అయితే, ఎంబైపీసీ గ్రూపును అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ.. ఎన్ని కాలేజీల్లో ఈ గ్రూపును అమలు చేస్తారనేది స్పష్టత లేదని, అందుకు తగిన విధంగా ఫ్యాకల్టీలను సమకూర్చడం కూడా ముఖ్యమని.. లేదంటే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కొందరు విద్యావేత్తలను అభిప్రాయ పడుతున్నారు

# శని అంటే ఇదే కావొచ్చు..! ఓటమి నిరాశలో ఉన్న సంజు శాంసన్?కు భారీ జరిమానా




**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ టైటాన్స్?తో జరిగిన మ్యాచులో ఓటమి పాలై నిరాశలో ఉన్న రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్?కు మరో బిగ్ షాక్ తగిలింది. ఈ మ్యాచులో స్లో ఓవర్ రేట్ కారణంగా ఆర్ఆర్ కెప్టెన్ సంజు శాంసన్?కు బీసీసీఐ రూ.24 లక్షల జరిమానా విధించింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 కింద ఫైన్ వేసినట్లు బీసీసీఐ స్పష్టం చేసింది. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్?కు ఇది రెండవ స్లో ఓవర్ రేటింగ్ ఫైన్. సంజు శాంసన్ గైర్హాజరీ సమయంలో రియాన్ పరాగ్ రాజస్థాన్ కెప్టెన్?గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచులో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా రియాన్ పరాగ్?కు బీసీసీఐ రూ.12 లక్షల జరిమానా విధించింది. ఇదే తరహా తప్పు రెండోసారి రిపీట్ కావడంతో ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. కెప్టెన్ సంజు శాంసన్?కు రూ.24 లక్షల ఫైన్ వేసింది. అలాగే.. ఇంపాక్ట్ ప్లేయర్?తో సహా ప్లేయింగ్ లెవన్ ఆటగాళ్లకు కూడా రూ.6 లక్షల చొప్పున లేదా వారి వ్యక్తిగత మ్యాచ్ ఫీజులో 25% జరిమానా విధించింది. దీంతో ఈ సీజన్?లో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా జరిమానా పడిన కెప్టెన్ల జాబితాలో శాంసన్ చేరాడు. శాంసన్ కంటే ముందు హార్దిక్ పాండ్యా (ముంబై ఇండియన్స్), రియాన్ పరాగ్ (రాజస్థాన్ రాయల్స్), రిషబ్ పంత్ (లక్నో సూపర్ జెయింట్స్), రజత్ పాటిదార్ (ఆర్సీబీ) ఈ సీజన్లో స్లో ఓవర్ రేటింగ్ కారణంగా జరిమానా ఎదుర్కొన్న కెప్టెన్లు. ఇక, ఈ మ్యాచు విషయానికి వస్తే.. అతిథ్య గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. సొంతగడ్డపై ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన జీటీ.. 58 రన్స్ తేడాతో రాజస్థాన్ రాయల్స్ ను చిత్తు చేసి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి దూసుకెళ్లింది. "ఐపీఎల్ 2025లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ సంజు సామ్సన్ స్లో ఓవర్ రేట్‌ను కొనసాగించినందుకు జరిమానా విధించబడింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం రాజస్థాన్?కు సీజన్‌లో ఇది రెండవ నేరం. కాబట్టి ఆర్ఆర్ కెప్టెన్ శాంసన్?కు కూ.24 లక్షల జరిమానా విధించబడింది. ఇంపాక్ట్ ప్లేయర్‌తో సహా ప్లేయింగ్ %శ×%లోని మిగిలిన ఆటగాళ్లకు రూ.6 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే అది జరిమానా విధించబడుతుంది' అని ఐపీఎల్ ఒక ప్రకటనలో పేర్కొంది.

**ఐపీఎల్ స్లో ఓవర్ రేటింగ్ నిబంధనలు:**

**మొదటిసారి రూ.12 లక్షలు**

జట్టు మొదటిసారి స్లో ఓవర్ రేట్ సమస్యను ఎదుర్కొంటే, బౌలింగ్ జట్టు కెప్టెన్ మాత్రమే రూ.12 లక్షల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇతర ఆటగాళ్ళకు జరిమానా విధించరు.

**రెండోసారి రూ.24 లక్షలు**

ఒక సీజన్‌లో ఒక జట్టు రెండోసారి స్లో ఓవర్ రేట్ రిపీట్ చేస్తే, బౌలింగ్ జట్టు కెప్టెన్‌కు రూ. 24 లక్షలు మరియు ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌తో సహా జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు రూ. 6 లక్షల చొప్పున జరిమానా లేదా వారి మ్యాచ్ ఫీజులో 25%, ఏది తక్కువైతే అది విధిస్తారు.

**మూడోసారి రూ.30 లక్షలు, నిషేధం**

ఒక సీజన్‌లో జట్టు మూడోసారి స్లో ఓవర్ రేట్ ఎదుర్కొంటే, బౌలింగ్ జట్టు కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా సహా ఒక మ్యాచ్ నిషేధం విధిస్తారు. అదనంగా, జట్టులోని మిగిలిన ఆటగాళ్లకు రూ. 12 లక్షల చొప్పున జరిమానా లేదా వారి మ్యాచ్ ఫీజులో 50%, ఏది తక్కువైతే అది విధిస్తారు.

# శ్రీవల్లి రష్మిక జోరు.. బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్ టోర్నీలో ఇండియా తొలి గెలుపు




**హైదరాబాద్ పెన్ పవర్:** : హైదరాబాద్ అమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ముందుండి నడిపించడంతో బిల్లీ జీన్ కింగ్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఇండియా విమెన్స్ టీమ్ తొలి విజయం అందుకుంది. ఆసియా ఓసియానియా గ్రూప్-%-%1 మొదటి పోరులో న్యూజిలాండ్ చేతిలో పరాజయం నుంచి వెంటనే పుంజుకున్న ఇండియా బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో 2%-%1తో థాయ్‌లాండ్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. మెగా టోర్నీలో శ్రీవల్లి వరుసగా రెండో విక్టరీతో ఆకట్టుకుంది. ప్రపంచ 345 ర్యాంకర్ అయిన హైదరాబాదీ శ్రీవల్లి 6%-2, 6-%4తో తనకంటే ఎంతో మెరుగైన 170 ర్యాంకర్ లన్లానా తరారుడీపై సంచలన విజయంతో జట్టుకు 1%-%0తో ఆధిక్యం అందించింది. రెండో సింగిల్స్‌లో మరో తెలుగమ్మాయి యమలపల్లి సహజ 3%-6, 7-6 (7/3), 0-%1తో ఉన్న దశలో గాయం కారణంగా రిటైర్డ్ హర్ట్ అయింది. దాంతో థాయ్‌లాండ్ 1%-%1తో స్కోరు సమం చేసింది. నిర్ణాయక డబుల్స్ మ్యాచ్‌లో అంకిత రైనా%-%ప్రార్థన తోంబరే 7%-6, 3-6, 10-%3తో సూపర్ టై బ్రేక్‌లో థాసపార్న్%-%ప్లిప్పుయెచ్‌ను ఓడించడంతో ఇండియా గెలిచింది. గురువారం జరిగే మ్యాచ్‌లో హాంకాంగ్‌తో ఇండియా పోటీ పడనుంది.

# ఆ ముగ్గురిని వదిలేసి ఆర్ఆర్ పెద్ద తప్పు చేసింది: రాజస్థాన్‌పై ఉతప్ప విమర్శలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్?ను రిటైన్ చేసుకోకపోవడంపై రాజస్థాన్ రాయల్స్ జట్టుపై టీమిండియా మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప విమర్శలు గుప్పించాడు. ఐపీఎల్ 18లో భాగంగా ఏప్రిల్ 9న గుజరాత్ టైటాన్స్?తో జరిగిన మ్యాచులో రాజస్థాన్ ఓటమి పాలైంది. జీటీ విధించిన భారీ లక్ష్యాన్ని ఛేదించలేక ఆర్ఆర్ చేతులేత్తిసింది. ఈ మ్యాచ్ ఓటమి అనంతరం ఆర్ఆర్?ను టార్గెట్ చేసిన ఉతప్ప.. రాజస్థాన్ వేలం వ్యూహాన్ని ప్రశ్నించాడు. ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్?ను రిటైన్ చేసుకోకుండా మెగా వేలానికి వదిలేసి ఆర్ఆర్ తప్పు చేసింది. మ్యాచ్ ఫలితాలను తారుమూరు చేసే సత్తా ఉన్న బట్లర్ లాంటి ప్లేయర్?ను ఎలా వదులుకుంటారని ప్రశ్నించాడు. బట్లర్?తో పాటు టీమిండియా స్టార్ స్పిన్నర్స్ యుజ్వేంద్ర చాహల్, రవిచంద్రన్ అశ్విన్ వంటి పెద్ద స్టార్లను వదులుకుని ఆర్ఆర్ తగిన మూల్యం చెల్లించుకుంటుదన్నారు. రిటైన్షన్ పాలసీ, మెగా వేలంలో ఆర్ఆర్ తప్పు చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జోస్ బట్లర్, అశ్విన్, చాహల్ వంటి ఆటగాళ్లను రిటైన్ చేసుకోకపోవడంతో ఆర్ఆర్ జట్టు సమతుల్యం దెబ్బ తిన్నదన్నారు. షిమ్రాన్ హెట్మైర్ ఒక్కడే ఆ జట్టులో చెప్పుకోదగ్గ విదేశీ బ్యాటర్.. అతడు గాయపడితే ఆర్ఆర్ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించాడు. కాగా, మెగా వేలానికి ముందు రాజస్థాన్ తమ ఆరు రిటెన్షన్ స్లాట్‌లను ఉపయోగించుకున్న విషయం తెలిసిందే. కెప్టెన్ సంజు సామ్సన్ (18 కోట్లు), యశస్వి జైస్వాల్ (18 కోట్లు), రియాన్ పరాగ్ (14 కోట్లు), ధ్రువ్ జురెల్ (14 కోట్లు), షిమ్రాన్ హెట్మైర్ (11 కోట్లు), సందీప్ శర్మ (4 కోట్లు)లను నిలుపుకుంది.

# సూర్యతో విక్రమ్ పోటీకి దిగుతాడా?



నేహా మాలిక్ బ్లూ మినీ డ్రెస్‌లో మెరిసింది



ఎంతో కష్టపడి, ఎన్నో ఆశలు పెట్టుకుని సూర్య చేసిన భారీ పాన్ ఇండియన్ సినిమా కంగువా ఘోర పరాజయమైన సంగతి తెలిసిందే. కంగువా తర్వాత సూర్య, కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో సినిమా చేస్తున్నాడు. రెట్రో పై సూర్యతో పాటూ ఆయన ఫ్యాన్స్ కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రెట్రో ప్రపంచ వ్యాప్తంగా మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే రెట్రో కు పోటీగా కోలీవుడ్ నుంచి ఇప్పుడు మరో సినిమా కూడా రానుందని తెలుస్తోంది. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో విక్రమ్ హీరోగా గతంలో ఎప్పుడో తెరకెక్కిన ధృవ నక్షత్రం సినిమా కూడా మే 1వ తేదీనే రిలీజ్ కానుందని, త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనుందని కోలీవుడ్ లో గట్టిగా వార్తలు వినిపిస్తున్నాయి. కోలీవుడ్ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ధృవ నక్షత్రం సినిమాకు ఉన్న ఫైనాన్షియల్ ప్రాబ్లమ్స్ అన్నీ క్లియర్ అయ్యా యని, సినిమాను మే 1న గ్రాండ్ గా థియేటర్లలోకి తీసుకురావాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అదే జరిగితే ధృవ నక్షత్రం, రెట్రో రెండూ బాక్సాఫీస్ వద్ద పోటీ పడటం ఖాయం. అయితే సూర్య, విక్రమ్ గత పదేళ్లుగా బాక్సాఫీస్ వద్ద హిట్ అందుకున్నది లేదని, మార్కెట్ పరంగా ఇద్దరూ ఒకే పొజిషన్ లో ఉన్నారని నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్ చేస్తున్నారు. వీరిద్దరి మధ్య పోటీ బాక్సాఫీస్ కలెక్షన్లపై పడుతుందని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ఈ రెండింటిలో రెట్రో మేకర్స్ తమ రిలీజ్ డేట్ ను ఎప్పుడో అనౌన్స్ చేశారని, అందుకే పోటీ నుంచి తప్పుకోవాలని ధృవ నక్షత్రం టీమ్ కు నెటిజన్లు సూచిస్తున్నారు. కోలీవుడ్ లో వార్తలైతే వినిపిస్తున్నాయి కానీ ధృవ నక్షత్రం రిలీజ్ పై ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇప్పటివరకు రాలేదు. గతంలో కూడా ఈ సినిమా రిలీజ్ గురించి పలు వార్తలొచ్చాయి కానీ ఇప్పటివరకు ఆ సినిమా గురించి ఎలాంటి అప్డేట్ లేదు. ఈ నేపథ్య ంలో విక్రమ్ సినిమా నిజంగా మే 1న రిలీజై సూర్య సిని మాతో పోటీ పడు తుందా లేదా అనేది చూ డాల్సి ఉంది.



రకుల్ ప్రీత్ సింగ్ అద్భుతమైన బ్లాక్ అండ్ వైట్ ఫ్యాషన్ వీక్ ఫోటోలు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com